https://epaper.kalamnigha.in

# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

హైదరాబాద్: సోమవారం 4, ఫిబ్రవరి 2024

తెలుగు దినపత్రిక

సంపూటి: 13, సంచిక: 334, పేజీలు: 8, వెల: 4

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam




## కానిస్టేబుల్‌పై దాడి?




**మామూళ్ల కోసం బెల్ట్ షాపుల వాళ్ళను వేధించడంతో మూకుమ్మడి దాడి!**

చార్మినార్ మార్చి 3(నిఘా న్యూస్) బెల్ట్ షాపుల్లో అక్రమంగా మద్యం అమ్మేవారిని మామూ ళ్ల కోసం వేధించిన ఓ టాస్క్ ఫోర్స్ మూకుమ్మడి దాడి జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ లోని

మిగతా 2లో..



## బీజేపికి మోడీ విరాళం రెండు వేలు

**భారతదేశాన్ని నిర్మించడంలో ప్రజలు భాగస్వాములు కావాలి**
**నమో యాప్ ద్వారా ప్రదాని పార్టీ ఫండ్**

న్యూ న్యూ ఢిల్లీ మార్చి 3 (నిఘా న్యూస్)భారతీయ జనతా పార్టీ విరాళాల ప్రచారానికి ప్రధాని నరేంద్ర మోదీ కూడా తనవంతుగా సాయం చేశారు. ప్రధానమంత్రి నమో యాప్ ద్వారా రెండు వేల విరాళం అందించారు. దీని గురించి ఆయన సోషల్ మీడియా ఎక్స్ లో రాశారు. పార్టీకి సహకరించడం చాలా సంతోషంగా ఉందని ప్రధాని తన పోస్ట్ లో రాశారు. భారతీయ జనతా పార్టీ విరాళాల ప్రచారానికి ప్రధాని నరేంద్ర మోదీ తన వంతుగా సాయం చేశారు. ప్రధానమంత్రి నమో యాప్ ద్వారా ఈ రూ. రెండు వేల విరాళం అందించారు. దీని గురించి ఆయన సోషల్ మీడియా

మిగతా 2లో..

## సచివాలయాన్ని తాకట్టు పెట్టిన జగన్

370 కోట్లకు రాష్ట్ర పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టడమేంటి
తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించారన్న చంద్రబాబు
సీఎం జగన్ పై ఫైర్



2లో..

## పార్లమెంట్ ఎన్నికలపై కేసీఆర్ సమీక్ష



### తెలంగాణ భవన్‌కు వచ్చిన కేసీఆర్
### కరీంనగర్, పెద్దపల్లి ఎంపీ స్థానాల ఖరారు

హైదరాబాద్ మార్చి 3 (నిఘా న్యూస్) బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదివారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కు విచ్చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్, పెద్దపల్లి నియోజకవర్గాల నేతలతో సమీక్ష నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల పరిస్థితులపై వారితో చర్చించారు. కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్ ను బరిలో దించాలని యోచిస్తున్న నేపథ్యంలో రెండు నియోజకవర్గాల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సమీక్షకు బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, తన్నీరు హరీశ్ రావు, సంతోష్ కుమార్, గంగుల కమలాకర్, వినోద్ కుమార్ తదితర నేతలు హాజరయ్యారు. కాగా, మార్చి 12న కరీంనగర్ పార్లమెంటు స్థానం పరిధిలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభపైనా మాట్లాడారు. సభ ఏర్పాట్లు, జనసమీకరణ, సభ విజయవంతంపై కేసీఆర్ తమ నేతలకు దిశా నిర్దేశం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందంటూ ఈ సభ ద్వారా ఎలుగెత్తాలని బీఆర్ఎస్ భావిస్తోంది.



## మేడారంలో భక్తుల జాతర

**జాతర ముగిసి వారం దాటినా తగ్గని భక్తుల తాకిడి**



మేడారం మార్చి 3 (నిఘా న్యూస్) ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర ముగిసి వారం రోజులు గడుస్తున్నప్పటికీ ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కాగా ఆదివాసి గిరిజన పూజారులు అమ్మవార్ల గద్దెలను శుభ్రం చేసి పూజలు నిర్వహిస్తుండడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవార్లకు ముక్కులు చెల్లించి దర్శించుకుంటున్నారు. దీనితో మేడారంలో భక్తుల రద్దీ యధావిధిగా కొనసాగుతుంది

## కాంగ్రెస్ గూటికి ఎమ్మెల్యే తెల్లం?

సీఎం రేవంత్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే భేటీ
పొంగులేటి సమక్షంలో రేవంత్ తో చర్చలు
బిఆర్ఎస్ పార్టీలో కలవరం

2 లో..




## దిగజారుతున్న ఆరోగ్య ప్రమాణాలు



2 లో..

- అనారోగ్యం పాలవుతున్న బాలింతలు చిన్నారులు
- ఆందోళన కలిగిస్తున్న గ్రణాంకాలు
- అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ పౌష్టికాహారం
- ఆడిటింగ్ కు వీలుగా డిజిటల్ రికార్డుల్లో వివరాలు
- పట్టణ ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు
- ఒకే డిజైన్‌తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలి
- దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు
- దివ్యాంగులకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు




## జిహెచ్ఎంసిలో ఫేస్ రికగ్నైజేషన్ విధానం

**వేలిముద్రలతో హాజరు పద్ధతిలో అక్రమాల కట్టడికి చర్యలు**
**త్వరలో పారిశుద్ధ విభాగంలో అమలుకు రంగం సిద్ధం**

అంబర్ పేట మార్చి 3(నిఘా న్యూస్) జీహెచ్ఎంసీ సర్కిల్ – 16 పారిశుద్ధ్య విభాగంలో వెలుగు చూసిన నఖిలీ ఫింగర్ ప్రింట్‌ల భాగోతాన్ని సీరియస్ గా పరిగణించిన ఆ శాఖ ఉన్నతాధికారులు అక్రమాలకు చెక్ పెట్టేం దుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సర్కిల్ పరిధిలో త్వరలో

మిగతా 2లో..



2 లో..

## పవన్ ను కలిసిన వైసీపీ ఎమ్మెల్యే సస్పెన్షన్

సీఎం జగన్ నుంచి ఆదేశాలు ఆరణి శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ వైసీసీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు

# కానిస్టేబుల్ పై దాడి?

మొదటిపేజీ తరువాయి..
మూసా నగర్ స్లమ్ లో కొంతమంది బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్నారు. దీనిపై సమాచారం అందుకున్న ఈస్ట్ జోన్ కు టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ తనకు ప్రతినెల మామూళ్లు ఇవ్వాలని మూసా నగర్ లో అక్రమంగా మద్యం అమ్మవారిని వేధించినట్లు తెలిసింది. ఆదివారం ఉదయం కూడా సదరు కానిస్టేబుల్ మూసానగర్ కు వచ్చి అక్కడ అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ షాప్ వాళ్లను మామూలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. నాకు మామూళ్లు ఇవ్వకుండా ఎలా అమ్ముతారంటూ, మిమ్మల్ని అరెస్టు చేసి కేసు నమోదు చేస్తానని బెదిరించినట్లు సమాచారం. దీంతో ఆగ్రహం చెందిన అక్రమ మద్యం విక్రయదారులు, బస్తీ వాసులతో కలిసి సదరు కానిస్టేబుల్ పై మూకుమ్మడిగా దాడి చేసి చితకబాదినట్లు తెలిసింది. అయితే తనపై జరిగిన దాడి విషయాన్ని సదరు కానిస్టేబుల్ గోప్యంగా ఉంచి బంధువు చనిపోయారంటూ సెలవుపై వెళ్లినట్లు సమాచారం. అయితే ఈ విషయం బయటకి పొక్కడంతో సదరు కానిస్టేబుల్ సహచరుల్లో కొందరు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేసినట్లు తెలిసింది.

# బీజేపికి మోడీ విరాళం రెండు వేలు

మొదటిపేజీ తరువాయి..
ఎక్స్ లో రాశారు. పార్టీకి సహకరించడం చాలా సంతోషంగా ఉందని ప్రధాని తన పోస్ట్ లో రాశారు. ఇంతకు ముందు పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా సహ పలువురు నేతలు నమో యాప్ ద్వారా పార్టీ ఫండ్‌కు విరాళాలు అందించడం గమనార్హం. ఈ వ్యక్తులు వేర్వేరు మొత్తాలను విరాళంగా ఇచ్చారు. పార్టీకి విరాళాల గురించి ప్రధాని నరేంద్ర మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా సమాచారం ఇచ్చారు. అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించేందుకు మన ప్రయత్నాలను బలోపేతం చేయాలని ఆయన రాశారు. దీంతో పాటు సామాన్యుల నుంచి కూడా విరాళాలు ఇవ్వాలని కోరారు. నమో యాప్ ద్వారా విరాళాలు ఇవ్వడం ద్వారా భారతదేశాన్ని నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నేను కూడా కోరుతున్నాను అని ప్రధాని మోదీ రాశారు. ఒకరోజు ముందే బీజేపీ తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేయడం గమనార్హం.ఈ జాబితాలో మొత్తం 195 మంది అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. తొలి జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ పేరు కూడా ఉంది. దీంతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీల పేర్లు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. అయితే ఢిల్లీలో పార్టీ కొన్ని మార్పులు చేసి పలువురు సిట్టింగ్ ఎంపీల టిక్కెట్లను రద్దు చేసింది.

# పవన్ ను కలిసిన వైసీపీ ఎమ్మెల్యే సస్పెన్షన్

చిత్తూరు మార్చి 23 (నిఘా న్యూస్) పవన్ ను కలిసిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఈ భేటీ జరిగిన కొన్ని గంటల్లోనే సీఎం జగన్ నుంచి ఆదేశాలు ఆరణి శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు తన నియోజక వర్గానికి మరొకరిని ఇన్చార్జిగా నియమించడంతో అసంతృప్తికి గురైన చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇవాళ జనసేనాని పవన్ కల్యాణ్ ను కలవడం తెలిసిందే. ఈ భేటీ జరిగిన కొన్ని గంటల్లోనే కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. సీఎం జగన్ ఆదేశాలతో సస్పెండ్ చేస్తున్నట్టు వైసీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు నియోజకవర్గం ఇన్చార్జిగా విజయానందరెడ్డిని వైసీపీ అధినాయకత్వం ఇటీవలే నియమించింది. అప్పటి నుంచే ఆరణి శ్రీనివాసులు పార్టీ మారతారన్న ప్రచారం జరుగుతోంది. ఇవాళ ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను కలవడంతో ఊహాగానాలకు బలం చేకూరింది.

# కాంగ్రెస్ గూటికి ఎమ్మెల్యే తెల్లం?

ఖమ్మం మార్చి 3 (నిఘా న్యూస్) ఖమ్మం నుంచి బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే తెల్లం కాంగ్రెస్‌లో చేరుతారని కొంతకాలంగా ప్రచారం కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఇంటికి ఆయన వెంటనే మంత్రి పొంగులేటి కూడా లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణలోని ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతల నుంచి కిందిస్థాయి నాయకుల వరకు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. పలువురు ఎమ్మెల్యేలు కారు దిగి 'చేయి' అందుకోబోతున్నారని జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, వీరి భేటీ గులాబీ పార్టీలో కలవరం రేపింది. కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన రేవంత్‌తో భేటీ అయ్యారు. ఆయన వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా ఉన్నారు. తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆయన సీఎంను కలవడం చూస్తుంటే అది నిజమేనని అనిపిస్తోంది. కాగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 స్థానాల్లో తొమ్మిదింటిని కాంగ్రెస్ సొంతం చేసుకుంది. ఇప్పుడు తెల్లం కాంగ్రెస్‌లో చేరితే ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం కనుమరుగైనట్టే.

# అమరేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా మణిశర్మ**



ధర్మపురి మార్చి 3 (నిఘా న్యూస్) నియోజకవర్గం ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని అమరేశ్వర ఆలయం నూతన కమిటీ అధ్యక్షులుగా మణిశర్మ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కట్ట సరోజ స్వామి,మిట్ట తిరుపతి, కట్ట రమేష్, చిన్న లచ్చయ్య,సిగిరి రవికుమార్, ముఖ్య సలహాదారులుగా రాచూరి మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా మానుపాటి బాలు, శాఖాపురం కమలేష్,ప్రధాన కార్యదర్శిగా తమ్మనవేని మహేష్, కార్యదర్శిగా కందుకూరి రాము కుమార్ బొంతల నర్సింగం, బొడ్డు రవి, కాంపల్లి రాజు, కోశాధికారిగా పంజాల శ్రీనివాస్, సభ్యులుగ మహేష్, గంగన్న,పోషాలు,భూమయ్య నారాయణ,గంగాధర్ లను ఎన్నుకున్నారు.

# దిగజారుతున్న ఆరోగ్య ప్రమాణాలు

**అనారోగ్యం పాలవుతున్న బాలింతలు చిన్నారులు**
**ఆందోళన కలిగిస్తున్న గణాంకాలు**
**అంగన్వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ పౌష్టికాహారం**
**ఆడిటింగ్ కు వీలుగా డిజిటల్ రికార్డుల్లో వివరాలు**
**పట్టణ ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు**
**ఒకే డిజైన్‌తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలి**
**దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు**
**దివ్యాంగులకు విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల అమలు**



హైదరాబాద్ మార్చి 3 (నిఘా న్యూస్) అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు సరైన పౌష్ఠికాహారం అందించేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పౌష్ఠికాహార లోపం, రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్లు గణాంకాలు వెలువడటం ఆందోళనకరంగా ఉందని అన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని సీఎం అన్నారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్ఠికాహారం అసలైన లబ్ధిదారులకు అందుతుందా, లేదా అనేది అధికారులు పక్కగా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. కేవలం రికార్డుల్లో రాసుకొని పౌష్ఠికాహారం దుర్వినియోగం జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బయోమెట్రిక్ అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్ వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలన్నారు. ఆడిటింగ్ వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలనే చర్చ జరిగింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెలలకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్కిన్స్ తయారీ చేయించాలని, అందుకు అవసరమైన యూనిట్లు నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12,315 అంగన్ వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని.. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్‌తో అంగన్వాడీ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సీఎం పలు సూచనలు చేశారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ ను అంగన్వాడీ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం సూచించారు. దివ్యాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, గాంధీ ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్ అన్నిట్లో ట్రాన్స్ జెండర్లకు వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, వారికి సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని సీఎం అన్నారు.

# జిహెచ్ఎంసిలో ఫేస్ రికగ్నైజేషన్ విధానం

మొదటి పేజీ తరువాయి..
ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ను అమల్లోకి తీసుకువచ్చి క్షేత్రస్థాయి అక్రమాలకు అధికారులు చెక్ పెట్టనున్నారు. నాలుగు రోజుల క్రితం ఇదే సర్కిల్ పరిధిలోని అంబర్ పేటలో బయోమెట్రిక్ మిషన్లలో నకిలీ ఫింగర్ ప్రింట్లతో డమ్మీ కార్మికుల హాజరు వేస్తూ ఇద్దరు సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. పారిశుధ్య విభాగంలో అక్రమాలను కట్టడి చేసేందుకు ఉన్నతాధికారులు ఎన్ని సంస్కరణలు తీసుకొచ్చినా, క్షేత్రస్థాయి సిబ్బంది వాటిని నిర్వీర్యం చేస్తూ జిహెచ్ఎంసి ఖజానాకు గండి కొడుతున్నారు. దీంతో క్షేత్రస్థాయి అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టాలన్న ఆలోచనతో అధికారులు ఇటీవల ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు ఫింగర్ ప్రింట్ తో బయోమెట్రిక్‌పై కార్మికుల అటెండెన్స్ వేసిన ఎస్ఎఫ్ఏలు రికగ్నైజేషన్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాల్సి వస్తుంది. ప్రయోగాత్మ కంగా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ముందుగా కార్వాన్ సర్కిల్ పరిధిలో రికగ్నైజేషన్ యాప్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ఈ ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ను ఎస్ఎఫ్ఏ లు తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత తమ వద్ద పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజు తెల్లవారుజామున విధుల్లో చేరగానే వారి ముఖాన్ని చిత్రీకరిస్తూ స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. ఇలా స్కానింగ్ చేస్తున్న సమయంలో కార్మికుల కళ్లను క్లిక్ చేయగానే సదరు కార్మికుడి ఫొటో పని చేస్తున్నట్లు అప్ లోడ్ అవుతుంది. దానిని ఎస్ఎఫ్ఏ లు తమపై అధికారులకు యాప్ ద్వారా పంపాల్సి ఉంటుంది. గతంలో కొంత మంది ఎస్ఎఫ్ఏలు కార్మికుల పాస్ ఫోర్ట్ సైజు ఫోటో లు సెల్ ఫోన్లలో తీసి ఆఫీసర్లకు అప్లోడ్ చేస్తూ, అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించిన అధికారులు ఈ సారి కార్మికుడు పని చేస్తున్నట్లున్న యాక్షన్ లో ఉన్నపుడే ముఖాన్ని స్కానింగ్ చేసే విధంగా రూపకల్పన చేశారు. ఒక్కసారి స్కానింగ్ అయిన ముఖాన్ని మాత్రమే మరుసటి రోజు ఆ యాప్ స్వీక రిస్తుందని, కొత్త వాళ్ల ఫేస్ రికగ్నైజేషన్ చేయా లంటే జీహెచ్ఎంసీ ఐటీ విభాగాన్ని ఆశ్రయించేలా ఈ యాప్ ను ఉన్నతాధికారులు రూపొందించినట్లు తెలిసింది. ఈ యాప్ ద్వారా కార్వాన్ సర్కిల్లో అక్రమాలకు పూర్తిస్థాయిలో చెక్ పడినట్లు అయింది. ఇటీవల అంబర్ పేట సర్కిల్లో నఖిలీ ఫింగర్ ప్రింట్‌ల స్కాం వెలుగు చూడడంతో జిహె చ్ఎంసి ఉన్నతాధికారులు ఇక్కడ కూడా రికగ్నైజేషన్ యాప్ విధానాన్ని అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలిసింది.

# సచివాలయాన్ని తాకట్టు పెట్టిన జగన్

అమరావతి మార్చి 3 (నిఘా న్యూస్) సచివాలయం తాకట్టు పెట్టి అప్పులు తేవడం ఏంటంటూ ట్వీట్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అవమానించారన్న చంద్ర బాబు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం జగ న్ మీద మరోసారి విమర్శలు గుప్పించారు. ఎక్స్ వేదిక గా సీఎం మీద ఆరోపణలు చేశారు. సచివాలయాన్ని తాకట్టుపెట్టి అప్పులు తేవడం ఏమిటంటూ ప్రశ్నించా రు. ఇది ఏపీకి చాలా అవమానం అంటూ సీఎం జగన్ తీరు మీద విరుచుకు పడ్డారు. జగన్ తాకట్టు పెట్టింది భవనాలను కాదు తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 370 కోట్లకు రాష్ట్ర పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టడమేంటి, జగన్ తాకట్టు పెట్టింది భవనాలను కాదు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని. ముఖ్యమంత్రి సమున్నతమైన ఆంధ్రప్రదేశ్ బ్రాం డ్‌ను నాశనం చేశారు. అసమర్థ, అహంకార పాలనలో ఏం కోల్పోతున్నామో ఆలోచించాలి' అని చంద్రబాబు ట్వీట్ చేశారు. మరోవైపు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సైతం ఏపీ ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. జగన్ తెస్తున్న అప్పులను చూసి ఆర్థికవేత్తలకు, మేధావులకు సైతం మైండ్ బ్లాంక్ అవుతోందంటూ విమర్శించారు. రాష్ట్రాన్ని పన్నెండున్నర లక్షల కోట్ల అప్పులపాలు చేసిన సీఎం జగన్ ఇప్పుడు ఏకంగా సచివాలయాన్నే తాకట్టు పెట్టారని విని షాక్ తిన్నానని చెప్పారు. దీనికి వైసీపీ మేధావులు ఏం సమాధానం చెప్తారంటూ ప్రశ్నించారు. ఎంత సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ శ్రీలంక తమ పాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టలేదన్న లోకేష్ ఇప్పుడు మన రాష్ట్రాన్ని శ్రీలంకతో పోల్చడం కూడా కరెక్ట్ కాదని అభిప్రాయపడ్డారు. ఇంత కంటే దిగజారలేరని అనుకున్న ప్రతిసారీ జగన్ మరో మెట్టు జారిపోతున్నారన్న నారా లోకేష్. ఇలాంటి వారిని ఏమనాలని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పరువును అంతర్జాతీయస్థాయిలో మంటగలుపుతున్న ఈ సీఎంను ఏమనాలో ఎవరితో పోల్చాలో మాటలు రావడం లేదని సెటైర్లు వేశారు.

# స్టీల్ ప్లాంట్ కార్మికుల మహా పాదయాత్ర

**ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ**



విశాఖపట్నం మార్చ్ 23 (నిఘా న్యూస్) ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహా పాదయాత్ర కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు, అఖిలపక్షం కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, పలు రాజకీయ పార్టీ నేతలు సంఘీభావం ప్రకటించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు వారి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలన్నారు. కాగా విశాఖ ఉక్కు ను కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. గురువారం గుడివాడలోని రైల్వేస్టేషన్ రోడ్డులో వివిధ కార్మిక సంఘాలతో కలిసి ఆయన రాస్తారోకో చేశారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయకుండా కార్మిక ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరాటాలకు కార్మికులంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ముఠా కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌లను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# 20 సంవత్సరాలుగా దారి కోసం పోరాటం

**పెద్ద చల్లారి కుంట దారి విషయంలో అధికారుల నిర్లక్ష్యం**
**నరకం చూస్తున్న గ్రామస్తులు**

పలమనేరు మార్చి 3(నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా సంక్షేమం ప్రజా పాలనపై మేము ముందున్నామంటూ ముందుకెళ్తున్న తరుణంలో పలమనేరు నియోజకవర్గంలో ఒక గ్రామం మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసింది. వివరాలకెళితే పెద్ద చెల్లారిగుంట గ్రామానికి 20 సంవత్సరాల నుంచి దారి విషయంపై పోరాటం చేస్తున్నారు.ఇదే క్రమంలో భాగంగా ఏ ప్రభుత్వం వచ్చినా ఈ గ్రామపంచాయతీ పరిధి లోని తొమ్మిది గ్రామాలకు దారి వేయటంలో విఫలమవుతున్నారు.ఈ విషయాన్ని గ్రామస్తులు మీడియా ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ప్రభుత్వం మారిన 20 సంవత్సరాల నుంచి తమ గ్రామానికి రోడ్డు వేయడంలో విఫలం అవుతున్నారని తెలిపారు. తాత్కాలిక సదుపాయంతో తొమ్మిది గ్రామాలకు వెళ్లే రహదారిపై జల్లితో రోడ్డు వేసి అలాగే వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని వాహనాలు వెళ్లి వచ్చే క్రమంలో అధికారులు వేసిన జల్లే ప్రజలను గాయాలు పనిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు మరమ్మతులు చేయకుంటే రాబోవు ఎన్నికల్లో తొమ్మిది గ్రామాల ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని తెలుపుతూ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని తెలిపారు. ఓటు వేసి గెలిపించిన ఎమ్మెల్యే సైతం పట్టించుకోవడంలో విలమయ్యారని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# పోలీస్ కమిషనరేట్ లో రికవరీ మేళా

**ప్రతి ఇంటికి సి సి కెమెరా తప్పనిసరి**




విశాఖపట్నం మార్చి 3 (నిఘా న్యూస్) విశాఖ పోలీస్ కమిషనరేట్ లో ఫిబ్రవరి నెల రికవరీ మేళా ను ఆదివారం నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ ఏ రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నగర జాయింట్ కమిషనర్ పకీరప్ప మాట్లాడుతూ విశాఖలో 86 దొంగతనాలు ఫిబ్రవరి నెలలో చోటు చేసుకున్నాయి.ఈ కేసులలో ఒక కోటి 50 లక్షల 48 వేల 239 రూపాయల విలువ గల దోచుకుని వెళ్ళారు.86 కేసులలో 49 కేసులనీ చేదించామని , ఒక కోటి 42 వేల 51 రూపాయలు నగదు 813.28 గ్రాములు బంగారం 583.20 గ్రాములు వెండి 20 కంటైనర్లు 21 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని రికవరీ చేశామని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఫిబ్రవరి 7 వ తేదీన 1200 మంది పోలీసులతో రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు నాకబంధీ సీటీ నాకబంధీ పెట్టడం తో భారీ ఎత్తున అక్రమంగా తరలిస్తున్న గంజాయి, లిక్కర్, 9 కోట్లు విలువ గల నగదు 14.47 కేజీ ల బంగారం, సిల్వర్ 13.31 కేజిలు స్వాధీనం చేసుకున్నాము. ఫిబ్రవరి నెలలో 56 లక్షల విలువ గల 376 ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందని వీటిని ఈరోజు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా సైబర్ క్రైమ్ బారిన పడితే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలని లేదా 1930 హెల్ప్ లైన్ లో బాధితులు వివరాలు తెలియజేయాలని తెలిపారు. గడిచిన ఫిబ్రవరి నెలలో 1326 సైబర్ క్రైమ్ లకు సంబంధించి 6.3 కోట్లను తీర్చడం జరిగిందని వీటిని అందిన ఫిర్యాదుల మేరకు బాధితులకు ఈ నెలాఖరులోగా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ సైబర్ కేసులకు సంబంధించి ఐదుగురిని అరెస్ట్ చేసామని తెలిపారు. గడిచిన నెలలో 489 సీసీ కెమెరాలు నగరవ వ్యాప్తంగా ఏర్పాటు చేయడం జరిగిందని రానున్న రోజుల్లో వీటిని మరింతగా ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ విభాగం లో 68, 257 కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ ఏ రవిశంకర్ మాట్లాడుతూ ప్రజలకు చేరువయ్యేందుకు ఫిబ్రవరి లో రెండుసార్లు డైలీ యువర్ సిపి కార్యక్రమం నిర్వహించామని, ప్రతివారం స్పందన నిర్వహిస్తున్నామని సోషల్ మీడియాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగ హెల్ప్ లైన్ దిశా దివ్యాంగ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. అదే విధంగా ఇటీవలే 94 ఏళ్ల వృద్ధ మహిళ భూకబ్జా కేసును తానే స్వయంగా వెళ్లి పరిష్కరించడం జరిగిందని ఈనెల 6వ తేదీన నగరంలోని 21 పోలీస్ స్టేషన్ లో భూ కబ్జాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నామని ఎవరైనా తమ సమస్యలు ఉంటే ఆ రోజున ప్రత్యేక గ్రీవెన్స్ లో పాల్గొని పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని ఆయన కోరారు.మీడియా సమావేశం అనంతరం విశాఖ సిటీ పోలీస్ యూట్యూబ్ ఛానల్ ను ఆయన ఆవిష్కరించారు.

# కార్పొరేటర్ పై తిరగబడ్డ తోపుడుబళ్ల కార్మికులు




విశాఖపట్నం మార్చి 3 (నిఘా న్యూస్) జివిఎంసి 22వవార్డు కళా భారతి రోడ్డులో గత ఇరవైఏళ్ళుగా తోపుడుబళ్ళు, సంత, వీధివిక్రయదారులు జీవనోపాధి పొందుతున్నారు. 200 మంది ఉపాధి పొందుతున్న వీరిని ఈ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్యాయం గా తొలగించడాన్ని విశాఖ తోపుడుబళ్ళు, చిరువ్యాపారస్తుల కార్మిక సంఘం మరియు సిఐటియు ఖండిస్తున్నదని సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, మద్దిలపాలెం జోన్ సిఐటియు కోశాధికారి వి.కృష్ణారావు అన్నరు. ఆదివారం తొలగించిన వ్యాపరస్తులకు అక్కడే ఉపాధి రక్షణ కల్పించాలని, పీతల మూర్తి యాదవ్ చేసే చర్యలను ఖండిస్తూ పిఠాపురం కాలనీ రోడ్డులో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో కార్మికులు మాట్లాడుతూ బ్రతికే హక్కు రాజ్యంగం కల్పించిందని, బ్రతకడం కోసం టిఫిన్, ఫండ్లు, కూరగాయలు, పానీపూరి, చాట్ వంటి ఆహార వస్తువులతో పాటు ఇంటికి అవసరమైన సామాన్లు అమ్ముకొని జీవిస్తున్నారన్నారు. ఇటువంటి వీధి విక్రయదారులకు 2014లో కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు జోక్యంతో చట్టం తెచ్చిందన్నారు. ఆ చట్ట ప్రకారం ఎక్కడైతే చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారో అక్కడే వారికి ఉపాధి రక్షణ కల్పించాలని కోరారు. జన సంచారం లేని చోటకు వెళ్ళి వ్యాపారాలు చేసుకొండని చెప్పడమంటే వారి పొట్ట కొట్టడమే నన్నారు. తక్షణమే కార్పొరేటర్ ఆలోచన మార్చుకోవాలని, స్థానికులను ఒప్పించి అక్కడే జీవనోపాధి పొందే విధంగా చర్యలుండాలని లేని పక్షంలో కార్పొరేటర్ ఇంటిని ముట్టడిరచాల్సి వస్తదని హెచ్చరించారు. సోమవారం జివిఎంసి వద్ద నిరసన చేపట్టి కమీషనర్ దృష్టికి కూడా తీసుకువెళ్తామని చెప్పారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తోపుడుబళ్లు, సంత వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. సోమవారం తోపుడుబళ్ళు, సంత యధావిధిగా పెడతామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో 22వవార్డు సిఐటియు కార్యదర్శి అనపర్తి అప్పారావు, సిఐటియు జోన్ కార్యదర్శి పి.వెంకటరావు, జిల్లా తోపుడుబళ్లు సంఘం కార్యదర్శి ఎ.సింహాచలం, సహాయ కార్యదర్శి కె.కుమారి, బన్నీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బాగ్ అంబర్ పేట ప్రభు ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, శ్రీకాంత్ గౌడ్ పాల్గొని చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిశ్రీ నాయకులు అబ్బు బాయ్, శివ మణికాంత్ తదితరులు పాల్గొన్నారు.

*-బాగ్ అంబర్ పేట, మార్చి 3 (నిఘా న్యూస్):*

## అంగ వైకల్యాన్ని నిర్మూలిద్దాం

### విజయవంతంగా పోలియో చుక్కలు



**చంద్రగిరి, మార్చ్ 3 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను పోలియో మహమ్మారి నుంచి కాపాడుకునేందుకు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించుకోవాలి. ఆదివారం పాకాల బస్ స్టాండ్,రైల్వే స్టేషన్, సచివాలయం, ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సూపర్వైజర్లు,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తారు. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకే పల్స్ పోలియో చుక్కలు తప్పక వేయించాలి.పల్స్ పోలియో చుక్కలు వేయించి అంగవైకల్యాన్ని దూరం చేయాలి.

## పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలి



**అంబర్ పేట, మార్చి 3 (నిఘా న్యూస్):** పోలియో వైరస్ ను తరిమికొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగపుత్ర అన్నారు. ఆదివారం అంబర్ పేట ఆజాద్ నగర్ మదర్సాలో ఆయన పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ దేవయాని, అంగన్వాడి టీచర్ స్వరూప, ఆవేస్ఖాన్,ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో పోలియో చుక్కలు



**గోకవరం, మార్చి 3 (నిఘ న్యూస్):** గోకవరం పంచాయితీ కార్యాలయం నందు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో గోకవరం మండల జడ్పీటీసీ దాసరి శ్రీరంగ రమేష్, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొన్నారు.చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసి వారి తల్లిదండ్రులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ ఐదు ఏళ్ల లోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా మన పిల్లలని శాశ్వతంగా అంగవైకల్యం బారిన పడకుండా రక్షించు కోవడానికి వీలు ఉంటుందని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని చిన్నారులందరూ ఉపయోగించు కునేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వైద్యం పై మునుపటి ప్రభుత్వాలకు మించి ప్రత్యేక శ్రద్ధతో విప్లవాత్మక మార్పు తీసుకుని వచ్చారన్నారు.కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడంలో జగనన్న ప్రభుత్వం తీసుకున్న చర్యలే దీనికి ఉదాహరణలని మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలను జల్లెడ పడుతూ వారికి ఆరోగ్య పరంగా అన్ని విధాలా జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, వైద్య, ఆరోగ్య సిబ్బంది,పెద్ద ఎత్తున చిన్నారులతో వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

## పోలియో చుక్కలు వేసిన మంత్రి సీతక్క



**ములుగు, మార్చి 3 (నిఘా న్యూస్):** తెలంగాణలో మూడు రోజుల పాటు ఈనెల 3వ,తేదీ నుండి 5వ,తేదీ వరకు పోలియో చుక్కల కార్యక్రమం ఉంటుందని 0-5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, అంగన్‌వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అయిదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులు సూచించారు. పల్స్ పోలియో చుక్కలు వేసే విషయంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. పోలియో చుక్కల విషయంలో ఏ ఒక్క ఇంటినీ విస్మరించకూడదని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది తమకు అప్పగించిన గ్రామాలు, వార్డులలోని ఇళ్లలో తిరుగుతూ చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



**కోరుకొండ, మార్చి 3 (నిఘా న్యూస్):** రఘునాథపురం గ్రామంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా. పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. ఆదివారం రాజానగరం మండలం దివాన్ చెరువు పంచాయి తీ రఘునాథపురం గ్రామం నందు మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో చిన్నారులకు అయన పోలియో డ్రాప్స్ వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించి పోలియో రహిత సమాజంగా మారుద్దామని పోలియో మహమ్మారిని పూర్తి స్థాయిలో నివారించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వతాలు పల్స్‌పోలియో కార్యక్రమం చేపడుతుందని తెలిపారు. రాష్ట్రం వ్యాప్తంగా 37,921 పోలియో బూత్ లు ఏర్పాటు చేసి గ్రామీణ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోను, అన్ని వార్డు,విలేజి సచివాలయాల్లోనూ వేయడం జరుగు తుందని తెలిపారు. వీటితో పాటు అన్ని బస్సు,రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలతో పల్స్ పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని అన్నారు. అపుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు వయసు గల పిల్లలందరు పల్స్ పోలియో చుక్కలను వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ రోజు.. కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం

### శ్రీ విశ్వేశ్వరగిరి పీఠాధిపతి శ్రీ ఆత్మానంద భారతి స్వామి



**గోకవరం, మార్చి 3 (నిఘా న్యూస్):** ఇర్రిపాకలో ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం మార్చి 3వ తేదీ ఆదివారం 7వ రోజు విగ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన గోపూజ మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, అరుణ హెూమం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ విశ్వేశ్వర గిరి పీఠాధిపతి విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆత్మానంద భారతి స్వామీజీ హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటి పార్జీవలింగాలకు అభిషేకం నిర్వహించారు. పులిహెూర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆత్మానంద భారతి స్వామీజీ మాట్లాడుతూ కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం జ్యోతుల నెహ్రూ పూర్వజన్మ సుకృతం వల్లే ఎంతటి కార్యక్రమాన్ని చేస్తున్నారని స్వామీజీ అన్నారు. ప్రతి ఒక్కరూ శివనామ స్మరణ, విష్ణు నామస్మరణతో సనాతన ధర్మాన్ని పాటించండి. స్వామీజీ అన్నారు. పూర్వకాలం బ్రిటిష్ వారు పరిపాలించేటప్పుడు హిందువులు నిష్ట నియమాలతో ఉండేవారని వారిని ఎదుర్కోలేని బ్రిటిష్ వారు ఆదివారం సెలవు ప్రకటించి వీరికి మద్యం మాంసాహారాలు అలవాటు చేయడం ద్వారా ఆదివారం సూర్యభగవానుడి పూజించడం మర్చిపోవడం వల్లే ఈరోజు ఇన్ని రుగ్మతలకు మానవులు గురి అవుతున్నారని స్వామీజీ అన్నారు. లింగ స్వరూపుడైనటువంటి పరమ శివుడిని నిత్యం సూచించి నట్టయితే మనందరికీ మోక్షం కలుగుతుందని స్వామీజీ భక్తులకు వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

# కార్మిక సంఘం నేత కృష్ణ పై పోలీసులకు ఫిర్యాదు

### ఎస్ఎఫ్ఏలపై నిరాధారమైన ఆరోపణలు

### జిహెచ్ఎంసి సర్కిల్ -16 ఎస్ఎఫ్ఏలు



**అంబర్ పేట, మార్చి 3 (నిఘా న్యూస్):** ఎండనక వాననక కష్టపడి దుమ్ము ధూళిలో పని చేస్తున్న తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న తెలంగాణ మున్సిపల్ స్వీపర్ అండ్ కామాటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ చైర్మన్ జి.కృష్ణ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి సర్కిల్-16 అంబర్ పేట పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలువురు సానిటరీ సూపర్ వైజర్లు (ఎస్ఎఫ్ఏ) డిమాండ్ చేశారు. ఆదివారం అంబర్ పేట జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ వద్ద సర్కిల్ -16 ఎస్ఎఫ్ఏలు పి. శ్రీనివాస్, ఏ. హరినాథ్, ఆదిల్ ఖాన్, ఎండి పాషా, నరసింహ, బి.ఆంజనేయులు,విష్ణు, వేణు, భాస్కర్, కే.విజయ్, పి.రామారావు, సోమయ్య,మల్లికార్జున్,శ్రీధర్,బాబురావు,నరసింహగౌడ్,అరుణ్ కుమార్,ప్రణయ్, సి.శ్రీనివాస్, దేవకుమార్, సతీష్, కరుణాకర్ తదితరులు మాట్లాడారు. సర్కిల్ -16 పరిధిలో పనిచేస్తున్న 40 మంది ఎస్ఎఫ్ఏలు అక్రమాలకు పాల్పడుతున్నట్లు కృష్ణ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడని వారు మండిపడ్డారు. గతంలో కూడా కృష్ణ తమలో కొంతమంది వద్ద డబ్బులు డిమాండ్ చేశాడని, డబ్బులు ఇవ్వకుంటే, ఈ విధంగానే ఆరోపణలు చేశాడని, వేధింపులకు గురి చేశాడని వారు ఆరోపించారు. తమ వద్ద పనిచేస్తున్న ఒకరిద్దరు కార్మికులు సరిగా పని చేయరని, ఈ విషయాన్ని తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువస్తే అధికారులు వారిని పక్క డివిజన్ కు మార్చారని వారు తెలిపారు. అయితే కృష్ణ అధికారుల పై ఒత్తిడి తెచ్చి తిరిగి పనిచేయని వారికి అక్కడే పోస్టింగులు ఇప్పించాడని ఎస్ఎఫ్ఏలు ఆరోపించారు. పనిచేయని వారితో తాము ఎలా పని చేయించుకోవాలని వారు ప్రశ్నించారు. కార్మిక సంఘం నాయకుడిగా చెప్పుకునే కృష్ణ కార్మికులమైన తమపై నిరాధారమైన ఆరోపణలు చేయడం, వేధించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. తమపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న కృష్ణపై పోలీసులకు, కార్మిక శాఖలో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఏలు అంబర్ పేట పోలీస్ స్టేషన్ లో కృష్ణ పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# ఏజెన్సీ దళితులను కొండ గిరిజనులుగా గుర్తించాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరిన ఏజెన్సీ నేతకాని సంఘం అధ్యక్షులు జాడి ఈశ్వర్



**ఏటూరు నాగారం, మార్చి 3 (నిఘా న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితులను కొండ గిరిజనులు గా గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఏజెన్సీ నేతకాని సంఘం వ్యవస్థాపకులు జాడి ఈశ్వర్ నేత ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్రానికి పూర్వం 1917 లో బ్రిటీష్ పాలకులు ఏజెన్సీలో ప్రవేశపెట్టిన చట్టంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తున్న (రెల్లి, నేతకాని,మాల, మదిగ) దళితుల సామాజిక ఆర్థిక స్థితిగతులను పరిశీలించడానికి ప్రత్యేకాధికారిగా పోర్ట్ సెయింట్ జార్జ్ ను నియమించారని, 1918 జనవరి 22న నోటిఫికేషన్ ఆర్డర్ నం 187 ప్రకారం, బ్రిటీష్ ప్రభుత్వానికి ఆయన నివేదిక అందజేశారని ఆ నివేదిక ప్రకారం ప్రభుత్వ పత్రం పార్ట్1, పేజి నెంబర్710 ఏప్రిల్ 10 వ తేదిన 1932లో ఏజెన్సీ దళితులను (రెల్లి, నేతకాని, మాల, మాదిగ) లను కొండ గిరిజనులుగా (హిల్స్ ట్రైబ్స్) గా గుర్తించారు. ఈ విషయాలను 1935లో భారత బ్రిటిష్ ప్రభుత్వ చట్టాల్లో పొందు పరిచి, ఏజెన్సిలో నివసిస్తున్న నేతకాని కులస్థులకు పూర్తి హక్కులు కల్పించారు. 1935 నుండి 1947 వరకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా భారత నూతన రాజ్యాంగం వచ్చే వరకు నేతకానిలు బ్రిటీష్ ఏజెన్సి చట్టాల్లో రూపొందించినట్లు కొండ గిరిజనులుగా గుర్తింపు పొంది ఉన్నారు. ఆదివాసులతో సమానంగా ఏజెన్సి హక్కులను అనుభవించారని, దురదృష్ట వశాత్తు పోర్ట్ సెయింట్ జార్జ్ ప్రవేశ పెట్టిన నోటిఫైడ్ ను భారత రాజ్యాంగంలో పొందుపరచక పోవడంతో రాజ్యాంగం అమలయ్యాక మన పాలకులు ఏజెన్సిలో జీవనం సాగిస్తున్న నేతకానీలను షెడ్యుల్ కులాల జాబితాలో చేర్చారని తద్వారా 5వ,షెడ్యుల్ ఏరియాలో నేతకానీలు హక్కులు కోల్పోవడం జరిగిందని అప్పటి పాలకుల నిర్లక్ష్య వైఖరి తీరుని ఖండిస్తున్నట్లు జాడి ఈశ్వర్ నేత తెలిపారు. అంతేకాకుండా షెడ్యుల్ కులాలకు ఏజెన్సి ప్రాంతాల్లో బిఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన 15 శాతం రిజర్వేషన్ కూడా వర్తించక పోవకంతో ఏజెన్సీలో నేతకానిలు నానా గోసలు పడుతూ, దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకుల పనితీరు మారాలని, ఏజెన్సీలో భూమిపై, భుక్తిపై దళితులకు ఏజెన్సీ హక్కులు కల్పించాలని లేనిపక్షంలో ప్రభుత్వాల పనితీరుపై దశలవారీగా ధర్నాలు రాస్తా రోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దమ్మాయిగూడ లో పోలియో చుక్కలు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రణీత



కీసర మార్చి3 (నిఘా న్యూస్) దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఆదివారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత చిన్న పిల్లలకి పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్ పర్సన్ ప్రణీత మాట్లాడుతూ పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకు ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం పల్సు పోలియో కార్యక్రమాన్ని చేపడుతున్నారు. చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ల వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరిగి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడకుండా కాపాడుతుందన్నారు. అలాగే సమయానికి వ్యాక్సీన్లు ఇప్పించకపోతే చిన్నారులు అనారోగ్యాలకు, ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందన్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లల వరకు పల్స్ పోలియో చుక్కలు తూచా తప్పకుండా వేయించాలని చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామారం శ్రీహరి గౌడ్ ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్లు, ఆషా వర్కర్లు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.



బాగ్ అంబర్ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పద్మ, డాక్టర్ దీప్తి పటేల్, డాక్టర్ హేమలత, డాక్టర్ ఆశ్రిత రెడ్డి, హరిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

*-బాగ్ అంబర్ పేట్, మార్చి 3 (నిఘా న్యూస్):*

## మంచిర్యాల డిసిపిగా...

### ములుగు జిల్లా ఓ ఎస్ డి అశోక్ కుమార్



**ములుగు, మార్చి 3 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఓ.ఎస్.డి గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రమోషన్ లో భాగంగా మంచిర్యాల జిల్లా డి.సి.పి.గా బదిలీపై వెళ్తున్న అశోక్ కుమార్ ని ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఆదివారం జిల్లా ఎస్పి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బిఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి అభినందలు తెలిపారు.కాగా ములుగు జిల్లాకు ఓ.ఎస్.డి.గా అశోక్ కుమార్ తనవంతు బాధ్యతలను సమర్థవంతంగా నడిపారని అంతేకాకుండా ఇటీవల జరిగిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర విజయవంతం చేయడంలో తన పాత్ర ఎంతగానో ఉపయోగపడిందని రాజేందర్ గౌడ్ కొనియాడారు.

## చిన్నారులందరికీ పోలియో చుక్కలు



**ఏటూరు నాగారం, మార్చి 3 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం రోహిర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుమలత ఆదేశాల మేరకు ఆదివారం ఏఎన్ఎం పావని, గ్రామ పంచాయతీ సెక్రెటరీ విద్యావతి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం పావని తెలుపుతూ ఈ కార్యక్రమం ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించామని,185 మంది చిన్నారులను తమ తల్లిదండ్రులు తీసుకొచ్చి పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగిందని అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు పోలియో వ్యాధి నుండి రక్షించేందుకే ఈ కార్యక్రమం నిర్వహించామని, ఇక్కడికి రాని మిగతా చిన్నారులకు నేడు, రేపు (4, 5 తేదీలలో) గ్రామంలో ఇంటింటికి తిరిగి పల్స్ పోలియో చుక్కలను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు కొండగర్ల రమాదేవి, డెబ్బ రాజ్యలక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ అల్లంల చంటి, కారోబార్ గజ్జల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిసారి రెండు చుక్కలు

### పోలియోపై నిరంతరంగా విజయం



**నాగార్జున సాగర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఆరో వార్డు బస్టాండ్ ఆవరణంలో ఒకటో అంగనవాడి సెంటర్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్ చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక, రేణుక, పద్మ, నాగార్జున, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు

### కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి



**దుండిగల్, మార్చి 3 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ నిండు జీవితాన్ని కేవలం రెండు చుక్కలతో కాపాడుకోవచ్చని తెలిపారు. 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి పిల్లల అంగ వైకల్యం రాకుండా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరిత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డగుడూర్, మార్చి 3 (నిఘా న్యూస్):** నేషనల్ ఇమ్యూనైజేషన్ డేను పురస్కరించుకుని చిన్నారులు పోలియో భారీన పడకుండా తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలను వేయించాలని తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 5 ఏళ్లలోపు చిన్నారుల తల్లిదండ్రులు విధిగా ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించాలని ఆయన తెలిపారు. ఆదివారం రోజున ధర్మారం గ్రామంలో పల్స్ పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించడంలో చిన్నారుల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దన్నారు. మూడు రోజుల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని, నేటి నుంచి ఆశ, అంగన్‌వాడీ, ఎఎన్ఎంలు ఇంటింటికి వేళ్లి చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్ నాయకులు ఇటికాల చిరంజీవి, పూలపల్లి సోమిరెడ్డి, గూడెపు పాండు, బలెంల విద్యసాగర్, బైరెడ్డి సందీప్ రెడ్డి, ఉడుగు మల్లేష్ ఏఎన్ఎం ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి కృషి

### దీనబందు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మాలోత్ మహేందర్ నాయక్



**కూకట్‌పల్లి, మార్చ్ 3 (నిఘా న్యూస్):** పోలియో రహిత సమాజానికై ప్రతిఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని దీనబందు కాలనీ సొసైటీ అధ్యక్షులు మాలోత్ మహేందర్ నాయక్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం సొసైటీ కార్యాలయంలో కాలనీలోని చిన్నారులకు మహేందర్ నాయక్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు బాధ్యతగా నడుచుకొని చిన్నారులకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలని కోరారు. పోలియో రహిత సమాజానికై పౌరులు పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్.మంజుల, అశావర్కర్లు ఎం.కరుణ, బి.రాజేశ్వరీ, సుశీలమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో పోలియో చుక్కలు



**మేడిపల్లి, మార్చి 3 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతి కాలనీలోని అంగన్వాడీ సెంటర్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ త్రిలేశ్వర్ రావు, స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. చిన్న పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వెయ్యాలని సూచించారు. ఈ అవకాశాన్ని పిఎంసి కార్పొరేషన్ ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జ్యోతి విహరిక కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధు మోహన్ రెడ్డి, తిరుమలేష్, రామాంజనేయ రెడ్డి, విజయ్, రాకేశ్ రెడ్డి, హనుమంతరావు అంగన్వాడీ టీచర్ సుశీల ఏఎన్ఎం భారతి తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ ఆలయ ప్రతిష్ట మహోత్సవం



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సాయి బాబా నగర్ వీరాస్వామి నగర్ లో శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి రాజి రెడ్డి సూర్యకాంత్ ఇంద్రా రెడ్డి కుశల్ రావు గజ సంగమేష్ భరత్ నాగదీప్ నాగరాజు పొల్కం విగ్నేష్ ముదిరాజ్ విజయందర్ రెడ్డి దగర రమేష్ సంజు కుమార్ మహేష్ పటేల్ రాములు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలతోనే.. అట్టడుగు వర్గాల అభివృద్ధి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హారివర్ధన్ రెడ్డి



**కీసర, మార్చి 3 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి 100వ వారాలుగా జ్ఞానమాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కు 100వ వారం జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దళితులలో రిజర్వేషన్ల ద్వారా కొంతమంది మాత్రమే వృద్ధిలోకి వచ్చారని, అట్టడుగు వర్గాల దళిత సోదరులకు అన్యాయం జరిగుతుందని, దా. బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సార్థకత చేకూరాలంటే రిజర్వేషన్ల ద్వారా లబ్ది చేకూరాలని,ఇంకా పేదరికంలో మగ్గుతున్న దళిత సోదరులను వృద్ధి లోకి తీసుకురావాలని, ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు. అనంతరం టిపిసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సమాజంలో అన్ని కులాల, మతాల,వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారని, అందరికీ విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సమానంగా అందుతున్నాయని, అంబేద్కర్ ఏదో ఒక కులానికో,మతానికో చెందిన వ్యక్తి కాదని,అతను భరతమాత ముద్దుబిడ్డ అని, ఆయన స్ఫూర్తితో మనందరం ఈదేశాన్ని అన్నిరంగాల్లో మరింత ఉజ్వలంగా ముందుకు తీసుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామారావు,ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి, కౌన్సిలర్ లు వార్డు భుక్యా నాను నాయక్,నాగయ్య పల్లి సుజాత, మంగళపురి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వరగంటి వెంకటేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శోభారాణి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత, సుమేశ్, దమ్మాయిగూడ మున్సిపల్ మాల మహానాడు సంఘం అధ్యక్షుడు గుజ్జుక పరుశురాం, ఆర్జీకే మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సాయి బాబా, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, పెద్దలు అబ్బులు, ముదిరాజు సంఘం అధ్యక్షుడు ఈగ రాజు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రాజు, మాల సంఘం సభ్యులు చంద్రమౌళి, మహేందర్, చెన్నయ్య, శ్రీనివాస్, గౌతం, రాజు, లక్ష్మణ్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ ఛైర్మెన్ గా అవకాశం ఇవ్వండి


### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ కోబాల్ నాయక్



**డోర్నకల్, మార్చి 3 (నిఘా న్యూస్):** గత 20 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దిగవంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నుండి నేటి వరకూ కాంగ్రెస్ పార్టీకి సైనికుడి లా పనిచేస్తున్న మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ అవకాశం ఇవ్వాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బానోత్ కోబాల్ నాయక్ కోరారు. ఆదివారం మండలంలోని గొల్ల చల్ల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక రైతు బిడ్డగా రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తిని రైతు కష్టసుఖాలు అన్ని తెలిసిన వ్యక్తిని. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఉన్న కూడా ఏనాడు ఎదరకుండా బెదరకుండా కాంగ్రెస్ పార్టీని నమ్మి సేవ చేస్తున్న గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతూ, తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తూ ప్రజా సేవే లక్ష్యం పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వ్యక్తిని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కు గత పది సంవత్సరాల నుండి అండగా నిలిచి గతంలో గ్రామ ప్రజలకు అండగా నిలిచి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లులను ఉమ్మడి గొల్ల చల్ 18 తండాల గ్రామంలో ప్రతి ఒక్కరికి అందిస్తూ ఉపాధి హామీ పనుల్లో బిల్లు ఇప్పించానని, మండల ప్రజలకు సుపరిచితుడుగా సేవ చేస్తూ మండలంలోని ఉమ్మడి గొల్ల చల్ల గ్రామపంచాయతీ అతిపెద్ద గ్రామపంచాయతీ 2 ఎంపీటీసీలు, ఆరు గ్రామపంచాయతీ లతో కూడిన ఈ గ్రామానికి గత ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తిని, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేశానని ఎస్టీ రిజర్వుడు కావడంతో ఒక్క అవకాశం కల్పించి మార్కెట్ చైర్మన్ ని చేయాలని విజ్ఞప్తి చేశారు.

# చుక్కల మందు వేసి అంగవైకల్యాన్ని జయిద్దాం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.రవీందర్ యాదవ్



**తాండూరు, మార్చి 3 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరూ చిన్నారులకు జాతీయ పల్స్ పోలియో చుక్కలు వేయించి, వారిని అంగవైకల్యం బారిన పడకుండా జాగ్రత్త పడాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ సూచించారు. 5 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. తాండూరు మండల పరిధిలోని జిన్ గుర్తి గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో, తదితర పోలింగ్ కేంద్రాలలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రషీద్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేయించు కార్యక్రమం నిర్వహించారు. పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ జిన్ గుర్తి గ్రామాన్ని పర్యటించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేయు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ ఆధ్వర్యంలో జిల్ల పరిధిలోని 89903 మంది చిన్నారులను అనుసరించి, 545 పోలియో నివారణ చుక్కలు వెయు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 25 మొబైల్ బృందాలు, 25 రవాణా బృందాలు పర్యటించి 95 శాతం చిన్నారులకు పోలియో నివారణ చుక్కలు వేయించడానికి కృషి చేశారని తెలిపారు. అనివార్య కారణాల వలన పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారులకు 4వ,5వ తేదీలలో వైద్య సిబ్బంది చిన్నారుల ఇంటింటికి సందర్శించి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వైద్య సిబ్బందికి సహకరించి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయు

# పల్స్ పోలియోను ప్రారంభించిన జడ్పీ ఛైర్మన్



**సిద్దిపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** నవజాత శిశువు నుంచి మొదలుకొని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా జెడ్పీ చైర్మన్ రోజా తెలిపారు. ఆదివారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని నాసర్ పుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కాశీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సులు ముఖ్య అతిధులుగా హాజరై వారి చేతుల మీదుగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అప్పుడె జన్మించిన చిన్నారులను మొదలుకొని ఐదు సంవత్సరాల పిల్లల వరకు వారి నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు ఎంతో అవసరమని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులు గమనించాలని, చిన్నారుల భవిష్యత్ కాలం పోలియో చుక్కల మీదే ఆధారపడి ఉంటుందని అన్నారు.ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చిన్నారులకు ఎదురయ్యే భౌతిక లోపాలను మీరె కారణం అవుతారని అన్నారు. సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న ఆరోగ్య కేంద్రలల్లోనే కాకుండా గ్రామ పంచాయతీల్లో, బస్టాండ్ లో కూడా పోలియో చుక్కలు కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు ఎల్లయ్య. లతా రాజు వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల చోరీలు.. అప్రమత్తంగా వ్యవహ రించండి

### మాజీ జెడ్పిటిసి డాక్టర్ బోసు



**గోకవరం, మార్చి 3 (నిఘా న్యూస్):** గోకవరం పరిసర ప్రాంతాలలో వాహనాలు చోరీకి గురవుతున్నాయని వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జెడ్పిటిసి,డాక్టర్ పాలూరి బోసు బాబు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాయ కష్టం చేసుకుని బ్రతకడం కోసం పొరుగూరు పనుల నిమిత్తం వాహనాలు అవసరమై కష్టపడి సంపాదించిన సొమ్ముతో వాహనాలు కొనుక్కొని చేసుకుని జీవనం సాగిస్తున్న ప్రజలు ఇటీవల కాలంలో వాహనాల చోరీతో బెంబేలెత్తిపోతున్నారని, పిల్లలను స్కూలుకు దింపడం కోసంవాహనాలు అవసరమే అప్పులు చేసి కొంటున్నారని, ఉద్యోగస్తులు ఆఫీస్ కి వెళ్ళాలంటే వాహనాలు ఎంతో అవసరమని, రైతు పొలం పనుల నిమిత్తం రైతులు వాహనాలకు వడ్డీకి డబ్బులు అప్పు తెచ్చి వాహనాలు కొనుక్కోవడం జరుగుతుందని అలాంటి వాహనాలను కొంతమంది దొంగలు అవలీలగా చోరీ చేసి బయట ప్రదేశంలో అమ్మేస్తున్నారని బోసు అన్నారు. రైతు రోడ్డుమీద బైక్ పెట్టి పొలం పనుల ముగించుకొని బయటికి వచ్చేసరికి వాహనాలు చోరీకి గురవుతున్నాయని, అదేవిధంగా మెయిన్ రోడ్ లో బైక్ పెట్టి దుకాణాల్లోకి వెళ్లి మరలా తిరిగి వచ్చే సమయంలో బైక్ ను మాయం చేసే దొంగలు తిరుగుతున్నారని, అదే విధంగా మీ గృహాల దగ్గర,ఆఫీసుల వద్ద బైకులు చోరీకి గురవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోసు సూచనలు ఇచ్చారు. ఇదే విషయంపై స్థానిక ఎస్సై నాగరాజు కు పరిస్థితి వివరించడం జరిగిందని, అందుకుగాను ఆయన దొంగతనాలు అరికట్టడం కోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తానని తెలియజేశారన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవడం చాలా మంచిదని, వాహనాలు చోరీకి గురవుతే స్టేషన్ నుండి ఎఫ్ఐఆర్ కాఫీ ఇవ్వడం ద్వారా వాహన యజమాని నష్టపోకుండా ఇన్సూరెన్స్ ద్వారా భరోసా ఉంటుందని ఎస్సై నాగరాజు అన్నారని బోసు తెలిపారు. కావున వాహనదారులందరూ తప్పనిసరిగా వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకొని, మీ వాహనాలకు తాళాలు వేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని వాహనదారులకు బోసు సూచించారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయండి

### ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ షఫీయూద్దిన్



**మలక్ పేట్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ పరిధిలో శంకర్ నగర్ లో డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ మహమ్మద్ షఫీయూద్దిన్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికంగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల్లో నోట్ చేసుకుని త్వరలో ప్రారంభించాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. స్థానికంగా ఉండే వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సీఐకి సన్మానం



**జవహర్ నగర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పోలీస్ స్టేషన్ లో నూతన సీఐ గా పదవి భాధ్యతలు చేపట్టిన నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సీఐ నాగరాజు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ప్రజలంతా సహకరించాలని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ప్రత్యేక ద్రుష్టి పెడుతున్నామన్నారు ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో కలవాలని అన్నారు సీఐని కలిసిన వారిలో క్రాంతి కళా బృందం వ్యవస్థాపకులు వి వెంకటాచారి జంగిలి శ్రీనివాస్ లు కలిసారు

## పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్ సుజాత



**కీసర, మార్చి 3 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి ఆర్జికె కాలనీ బస్తి దావఖానాలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2వ వార్డు కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ ఆమె మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలను 5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కౌన్సిలర్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలి

### తెలంగాణ రజక సంఘాల సమితి వర్కింగ్ ప్రెసిడెంట్



**కాప్రా, మార్చి 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు ఐనా తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా తీసుకుంటున్న నిర్ణయాలపై తెలంగాణలోని రజక జాతి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన నిర్మిస్తానని చెప్పడం జరిగిందని, తెలంగాణ యోధులను గుర్తించి ట్యాంక్ బండ్ పైన విగ్రహాలు ఏర్పాటు చేస్తానని చెప్పి నిన్న మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి సభలో ప్రకటించడం శుభసూచకంగా భావిస్తూ తెలంగాణ లో ఉన్న రజక జాతి తరపున తెలంగాణ రజక సంఘాల సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కుమార స్వామి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలియో చుక్కలు.. వేయించకుంటే ఇబ్బందులు తప్పవు



**పాలేరు, మార్చ్ 3 (నిఘా న్యూస్):** తిరుమలాయపాలెంలో మండల పరిధిలోని పీహెచ్ సీ అధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పాల్గొని తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య శాఖ అధికారులు, సీబ్బందులు,అశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు అర్హులైన ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయ్యాలని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలనీ అన్నారు. పల్స్ పోలియో రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాసు స్థానిక ప్రజాప్రతినిధులు అంగన్వాడీ,ఆశ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు దితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ నరసింహ బస్తీ కమ్యూనిటీ హాల్, బస్తీ దావఖానాలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ అమృత.

-నల్లకుంట, మార్చి 3 (నిఘా న్యూస్):

## పోలియో చుక్కలు వేసిన కౌన్సిలర్



**అబ్దుల్లాపూర్ మెట్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని కౌన్సిలర్ వద్దేపల్లి విద్యావతి విజయేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి 4వ వార్డు శాంతినగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే ప్రశాంతత

### వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణం



**మణికొండ, మార్చి 3 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చు కోవాలని దైవ దర్శనంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.గండిపేట మండలం మణికొండ మున్సిపల్ ప్రాంతం లక్ష్మినగర్ లోని మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించాగా దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. పార్టీలకు అతీతంగా పాల్గొన్న నేతలు పెద్ద సంఖ్యలో భక్తులు స్థానిక ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు

### కోకాపేట్ కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి 3 (నిఘా న్యూస్):** తమ చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని గండిపేట మండలం కోకాపేట్ 5 వ వార్డు కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి అన్నారు. పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని తన వార్డులో పోలియో చుక్కలు మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి 5 ఏండ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఆశ టీచర్ మీనా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విశ్వనాథ్ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు.. పార్లమెంట్ ఎన్నికల్లో వైశ్యుల పాత్రపై చర్చా గోష్ఠి



**బాలాపూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలు–వైశ్యుల పాత్ర పై చర్చా గోష్ఠి కార్యక్రమం కర్మన్ ఘాట్ హనుమాన్ గుడి పక్కన గల లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో సోమవారం ఉంటుం దని వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ లయన్ డా కాచం సత్యనా రాయణ గుప్త తెలిపారు. ఆదివారం చైతన్యపురి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలు వైశ్యులను ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నాయి తప్ప రాజ్యాధికారంలో భాగం చేయక పోవడం బాధాకరమన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అయినా పార్టీలు కనీసం వైశ్యులకు రెండు టికెట్లు కేటాయించాలని అన్నారు. 1000 కోట్ల రూపాయలతో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు.

# కేంబ్రిడ్జ్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మార్చ్ 3 (నిఘా న్యూస్):** సైన్స్ ఫెయిర్ తో చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం,చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న కేం బ్రిడ్జి స్కూల్ యాజమాన్యం కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ లోని కేంబ్రిడ్జి స్కూల్ యాజమాన్యం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని స్కూల్ విద్యార్థులు రూపొందించిన పలు ఎగ్జిబిట్లను పరిశీలించి వారిని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానశాస్త్ర ప్రాజెక్ట్ ఫలితాలను నివేదిక, ప్రదర్శన బోర్డు,నమూనాల రూపంలో ప్రదర్శించే ఒక పోటీతత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు.విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలు గ్రేడ్ పాఠశాలల, ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు విజ్ఞాన,లేదా సాంకేతిక కార్య కలాపాలలో పాల్గొనేలా చేస్తాయన్నారు. ఈ ప్రదర్శన విద్యార్థులు సంవత్సరమంతా చేసిన పనిని ప్రదర్శించడానికి అవకాశం కల్పించే ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇది విద్యార్థులలో ప్రేరణ కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని తెలుసుకునే పరిపుష్టిగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తాము చేసిన పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరుగుతుందన్నారు.అనేక నమూనాల ప్రదర్శనను చూచిన విద్యార్థులకు తాముకూడ ఇలాంటి ప్రదర్శనలో భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని, ప్రదర్శించబడిన కంటెంట్తో,సైన్స్ ఎగ్జిబిషన్ను చూసే సందర్శకులు విద్యార్థులు చేసిన పని దృఢమైన,సంభావిత దృష్టాంతాన్ని కలిగి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వెంకటేష్ నాయక్,డాక్టర్ వాణిశ్రీ,నాయకులు మనెపల్లి సాంబశివరావు, సంగారెడ్డి, ప్రభాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్

### పార్లమెంట్ ఎన్నికల్లో విజయం ఖాయం



**సిద్దిపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసేందుకు ఇందిరమ్మ రాజ్యం చిత్తశుద్ధితో ఉందని, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం అన్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల కేంద్రంలో వారు విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి ఇంటింటికి గృహ జ్యోతి పథకం ద్వారా ఆమోల్లోకొచ్చిన విద్యుత్ వివరాలను తెలుపుతూ, వినియోగదారులు వాడుకున్న రెండు వందల యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించిన వారికి జీరో బిల్లును అందించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం నిరుపేదలకు అందుబాటులో ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ ను కూడా తీసుకొచ్చింది అన్నారు. గ్యాస్ సిలిండర్ పథకంతో పేద మధ్యతరగతి కుటుంబాలల్లో చిరునవ్వు కనిపిస్తుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని విజయాన్ని ఇస్తారని ధీమావ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి రాజు, పంబాల సురేందర్, ఎర్ర నర్సింలు, బోకే రామచంద్రం, ఎర్రబోయిన నారాయణ, నల్ల మల్లేశం, ఎర్రబోయిన మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో రెండేళ్లుగా ఇంచార్జి కార్యదర్శి పాలన



**వలిగొండ, మార్చి 3 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ వలిగొండలో రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేక ఇంచార్జి కార్యదర్శితో పాలన సాగిస్తున్న గ్రామ పంచాయతీ వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ వలిగొండ పరిధిలోని వివిధ పనులను అస్తవ్యస్తంగా ఇంచార్జి పాలనలో నడిపిస్తున్నా రని ఆదివారం బిజేపీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా టెలికాం బోర్డు మెంబర్ దంతూరి సత్తయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వలిగొండ మండలం జిల్లాలోని 37 గ్రామపంచాయతీలు గల పెద్ద మండలం అని అందునా వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ కావడం మండలంలో వివిధ గ్రామాల నుంచి వచ్చి ఇళ్ల నిర్మాణాలు తదితర పనుల నిమిత్తం వలిగొండలో నివసిస్తూ ఉంటారు. ఈ మేజర్ గ్రామపంచాయతీకి గత రెండు సంవత్సరాలుగా ఇంచార్జి కార్యదర్శి తో పాలనను జిల్లా అధికారులు నడిపిస్తున్నారని ఆయన అన్నారు. వలిగొండ మేజర్ గ్రామపంచాయతీలో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకోని అధికారులని ఆయన అన్నారు. వేసవికాలంలో నీటి ఎండడి ఏర్పడుతుందని ఈ విషయంపై భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా వలిగొండ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ని నియమించి మేజర్ గ్రామపంచాయతీలో గల పలు సమస్యలపై దృష్టి సారించి నీటి ఎండడి నివారించగలరని ఆయన అన్నారు. వలిగొండ మేజర్ గ్రామపంచాయతీలో వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి ఇక్కడ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఈ ఇళ్ల నిర్మాణాల అనుమతిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని ఈ అవకతవకలను అరికట్టాలంటే మేజర్ గ్రామపంచాయతీ అయిన వలిగొండకు రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ను నియమించాలని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సొంత గ్రామమైన వలిగొండ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియమించి వలిగొండ గ్రామ పంచాయతీలో అవకతవకలు జరగకుండా పాలనను సజావుగా నడిపించే విధంగా చూడాలని ఆయన కోరారు.

### జనసేన పార్టీకి రాజీనామా..

# జక్కంపూడి విజయలక్ష్మి సమక్షంలో వైసీపీలో చేరికలు



**కోరుకొండ, మార్చి 3 (నిఘా న్యూస్):** అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి అందరి మద్దతు ఉంటుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి పేర్కొన్నారు. రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామం శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ వంగరి బాబు ఆధ్వర్యంలో 40 మంది జనసేనకు పార్టీకి చెందిన కార్యకర్తలు జక్కంపూడి విజయలక్ష్మి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకుని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరి పాలన అందిస్తున్నారని సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా చూస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ద్వారా ప్రజలందరికి ఎంతో మేలు జరుగుతోందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో 1158 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మీకు మేలు జరిగి ఉంటేనే మళ్లీ ఎన్నికల్లో తమకు ఓటు వేయాల ధైర్యంగా చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దూలం పెద్ద మార్గాన్ని శ్రీను,ఆకుల శ్రీను,తరుణ్‌యన్.వి.ఏల్,వలివేలస్వామిమణికంఠతదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

### కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి, మార్స్ 3 (నిఘా న్యూస్):** చిన్నారుల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించి, పోలియో మహమ్మారి నుండి మన చిన్నారులను కాపాడుకుందమని కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ అన్నారు. పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఆదివారం పల్స్ పోలియో కేంద్రాలకు స్థానిక నాయకులతో కలసి వెళ్ళి పలువురు చిన్నారులకు ఆయన పల్స్ పోలియో చుక్కలను వేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ ఏ చిన్నారి కూడా పోలియో భారిన పడకుండా ఉండాలంటే పల్స్ పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు ప్రథమ కర్తవ్యంగా తమ చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించటం మర్చిపోవద్దని అన్నారు. పోలియో మహమ్మారి వల్ల ఎంతోమంది చిన్నారులు అంగవైకల్యానికి గురయ్యారని గుర్తు చేశారు. ఈ రోజు అలసత్వం మన బిడ్డల రేపటి భవిష్యత్తు చీకటి చేస్తుందని అన్నారు.కాబట్టి బిడ్డలకు సమయానికి టీకాలుతో పాటు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రూప రెడ్డి,డా రమేష్,మంగమ్మ, తిరుపతి యాదవ్,గిరిగౌడ్,యాదగిరి, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, మొహ్మద్ ఖాసీం,బాలకృష్ణ, శేఖర్ యాదవ్,షణ్ముఖ్, రమాదేవి, లక్ష్మి ప్రభ,సాహితీ, వేదాంషి,తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాముల జ్యోతిర్ముడి

### హాజరైన ఎమ్మెల్యే,శ్రీశైలంకు వెళ్లిన శివ స్వాములు



**కుత్బుల్లాపూర్, మార్చి 3 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ గాజులరామారం నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం చిన్న శ్రీశైలం ఆవరణలో దూదిమెట్ల సోమేశ్ యాదవ్ శివ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీశైల యాత్ర శివ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కే పి వివేకానంద జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ రుద్ర అశోక్ పోల శ్రీకాంత్ తో కలిసి పాల్గొన్నారు అనంతరం శివ దీక్ష తీసుకున్న స్వాములందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని శ్రీశైల యాత్ర బయలు దేరారు.



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 10వ డివిజన్ ఇందిరానగర్, జేఎన్ యూఆర్ఎం కాలనీలలో పర్యటించిన మేయర్ చిగిరింత పారిజాత కాలనిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం కాలనిలలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కీసరీ ఆనంద్ రెడ్డి, కుల్లా జంపయ్య, పి ఎల్లేష్, శివారెడ్డి సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

-బాలాపూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):

## మాలల స్మశానవాటిక సమస్యలపై వినతి పత్రం



**బాలాపూర్, మార్చ్ 3 (నిఘా న్యూస్):** బాలాపూర్ గ్రామంలోని షెడ్యూల్డ్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ (ఎస్ సీ ఆర్ పీ ఎస్) ప్రధాన కార్యదర్శి గుండె రాఘవేంద్ర బాబు ఆధ్వర్యంలో మాలల స్మశాన వాటిక సమస్యలు, బస్తిలోని వివిధ సమస్యలపై బాలాపూర్ గ్రామంలోని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చిగురింత నరసింహ రెడ్డి, 16వ వార్డు కార్పొరేటర్ ఎర్ర మహేశ్వరి జైహింద్, 17వ వార్డు కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డిలకు వినతి పత్రాలు ఇచ్చి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండె రాఘవేంద్ర బాబు, దార్చ దయానంద్, కొప్పుల వినయ్ కుమార్, దార్చ సుదర్శన్, చంద్రశేఖర్, ఎం.సి. శేఖర్, నాలిక శివకుమార్, మర్రి సాయి కుమార్, దార్చ చిన్న సత్యనారాయణ, దార్చ రామ్ చందర్, దార్చ పవన్ కుమార్, బస్తీవాసులు పాల్గొన్నారు.

## శారద స్కూల్లో ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి, మార్చ్ 3 (నిఘా న్యూస్):** కొండాపూర్ అంజయ్య నగర్ శారద స్కూల్ లో హొలిస్టిక్ హాస్పిటల్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అందరూ భాగంగా ఎత్తు, బరువు,రక్తపోటు,షుగర్,పల్స్, కంటి పరీక్షలతో పాటు ఈసీజీ పరీక్షలను జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సద్గురు, ఆర్థోపెడిక్ వైద్యులు విశ్వనాథ్ సుమారు 102 మందికి సేవలను అందించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవన శైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల మనిషి అనేక వ్యాధులకు గురవుతున్నారన్నారు. కనుక ఆరోగ్యమే మహా భాగ్యంగా ప్రతి ఒక్కరు నిత్యం వ్యాయామం మెడిటేషన్,యోగా,ధ్యానము, నడకను అలవర్చు కోవాలని సూచించారు. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, ఫ్రూట్స్ పాలు పాల ఉత్పత్తులు తృణధాన్యాలు వంటివి పౌష్టికాహారంలో చేర్చుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉంటే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలు సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్స్ బంధా నరేంద్రబాబు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలెం శ్రీను, హాస్పిటల్ ప్రతినిధి శివ, తదితరులు పాల్గొన్నారు.

## జలాల్ పూర్ లో అభివృద్ధి పనులు ప్రారంభం



**తాండూరు, మార్చి 3 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. జలాల్ పూర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నగేష్ యాదవ్ సతీష్, శ్రీనివాస్ బాలయ్య రాంప్రసాద్ సీనియర్ నాయకులు నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయించారని, దీంతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామని పేర్కొన్నారు.

## కోతులబాద్ లో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే



**పాలకుర్తి, మార్చి 3 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలం కోతులబాద్ గ్రామంలో నూతన మజీద్ ని ప్రారంభించి ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ముస్లిం కుటుంబాలకు పెద్దపీట వేస్తుందని, రాబోయే రంజాన్ వేడుకలకు కోతులబాద్ గ్రామంలో ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తానని తెలిపారు. అల్లాహ్ ఆశిశులతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు రూపొందిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## చిన్ననాటి కబుర్లతో.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**స్టేషన్ ఘనపూర్, మార్చి 3 (నిఘా న్యూస్):** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1986 బి87 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు మండల కేంద్రంలోని కె.వి.ఆర్ గార్డెన్స్ లో ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయత సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయత సమ్మేళనంలో చిన్ననాటి మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఎంతో ఆనందంలో మునిగి పోయారు. చిన్ననాటి కబుర్లు చెప్పుకుంటూ, వారి క్షేమ సంగతులు పంచుకున్నారు. ఇలాంటి స్నేహబంధం కలకాలం కొనసాగిద్దామని తీర్మానం చేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన మాధవరెడ్డి, కోదండపాణి, ఆదిలక్ష్మి, రాధా కిషన్ రావు, ఉపేందర్, రఘుపతిరావు, పి ఈ డి అను కుమార్ గురువులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కిషోర్, విష్ణు, రాజయ్య, సంపత్, ఎల్లయ్య, తుపానంద చారి, త్రివేణి, రఘురాం రాజమౌళి, దాదా మియా, నీలకట్టయ్య, వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, రాజేష్, రంగన్న, శ్రీనివాస్, నిజాం అలీ, గట్టు రవి, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో కేంద్రాలను పరిశీలించిన తుంగతుర్తి



**మేడిపల్లి, మార్చి 3 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కేంద్రాలను పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి తన అనుచరులతో కలిసి సందర్శించారు. తల్లిదండ్రులకు పోలియో టీకాలు వేయించటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరంగా తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పోలియో వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి రోగనిరోధకత అత్యంత ప్రభావవంతమైన మార్గం. బిడ్డకు పోలియో వ్యాక్సిన్‌ని వేయిస్తే వైరస్‌కు వ్యతిరేకంగా రక్షణను ఇచ్చినట్లే అని అన్నారు. పోలియో టీకాల వలన విజయవంతంగా పోలియోను నిర్మూలించ డంతో గణనీయమైన పురోగతి సాధిస్తామని అన్నారు. పోలియో టీకాల వలన చిన్న పిల్లలలో రోగ నిరోధక శక్తి పెంచటంలో సహాయ పడుతుందన్నారు. పోలియో టీకాలు వేయడం ద్వారా వారి దీర్ఘకాలిక ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ గౌడ్, యువజన నాయకులు పబ్బా సుధీర్ కుమార్, నాగరాజు యాదవ్, శ్రీకాంత్ పటేల్, మైనార్టీ నాయకులు యూ పి హెచ్ సి సిబ్బంది డాక్టర్ ప్రతిభ, పల్స్ పోలియో సూపర్వైజర్ అనురాధ ఏఎన్ఎమ్ రాణి తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ మండలంలోని నాగారంలోగల శ్రీ బట్టి మైసమ్మ తల్లి ఆలయంలో గల హుండీలను ఆదివారం లెక్కించగా ఒక సంవత్సర కాలానికి గాను లక్షా16వేల 600 రూపాయలు లభించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బెలిదె నాగేశ్వర్, బి ఎస్ ఆర్ శ్రీనివాస్, గోర్ల పెద్ద బిక్షపతి, పోలు నాగయ్య,బర్ల సత్తయ్య, మైసోళ్ల సత్యం, అల్లి వెంకటేశం,ఎల్లంకి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, మార్చి 3 (నిఘా న్యూస్):*

## ఘట్ కేసర్ సిఐ గా సైదులు

**ఘట్ కేసర్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ గా ఎస్. సైదులు ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఇన్ స్పెక్టర్ గోవర్ధనగిరి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో హైదరాబాద్ కమిషనరేట్ నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణనే లక్ష్యంగా నిరంతరం కృషి చేయనున్నట్లు చెప్పారు. ఎవరైనా విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరికైనా సమస్యలు నెలకొంటె ప్రతి ఒక్కరూ అధైర్య పడకుండా నేరుగా వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. అనుమానాస్పద స్థితిలో ఎవరు కనిపించినా పోలీసు లకు సమాచారం అందించాలన్నారు.

# కమ్యూనిటీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ




**శేరిలింగంపల్లి, మార్చ్ 3 (నిఘా న్యూస్):** కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతి కాలనీలో కాలనీ అసోసియేషన్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాగృతి కాలనీ వాసులు స్వంత నిధులతో 30 లక్షల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటి హాల్ ను ప్రాంభించు కోవడం చాలా సంతోషకరమని, ఎంతో మందికి ఆదర్శమని, ఇతర కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవనంను త్వరితగతిన నిర్మాణ పనులను చేపట్టారని కొనియాడారు. కమ్యూనిటీ హాల్ ను కాలనీ సంక్షేమం, అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, అలాగే హాల్ లో సమావేశాలు, సభలు,చిన్న చిన్న ఫంక్షన్ లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా భవనం నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధమని,ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తెచ్చిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి, శ్రీనివాస్, జాగృతి కాలనీ వాసులు రామ కృష్ణ వాసు,చంద్రశేఖర్ రతన్ శ్రీనివాస్ అమర్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేసిన మంత్రి దామోదర

**సంగారెడ్డి, మార్చి 3 (నిఘా న్యూస్):** పుట్టిన పిల్లల నిండు జీవితాలను రెండు పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట ఏరియా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్న పిల్లలకు పోలియో చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ తల్లి గర్భం నుంచి పుట్టిన పిల్లలకు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో డ్రాప్స్ వేసేందుకు మొబైల్ టీంలు ట్రాన్సిట్ పాయింట్ల ద్వార చుక్కల మందు పంపిణీ జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. బస్టాండ్ లో, రైల్వే స్టేషన్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలను వేయాలని వైద్యధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం, ఎంఆర్ఎఫ్ సంస్థ తన సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి అందించిన మూడు అంబులెన్స్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ జేడి సుధీర, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి గాయత్రి, డి ఐ




ఓ శశాంక్, డి సి హెచ్ సంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య,ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్, ఎంఆర్ఎఫ్ ప్రతి నిధులు బివియన్ పాటిల్, షిబు శ్యామ్, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేపటి పౌరులను.. ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలి

### పల్స్ పోలియోను ప్రారంభించిన చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి

**మేడ్చల్, మార్చి 3 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పట్టణంలోని బస్తీ దవాఖానా, మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మర్రి దీపిక కమిషనర్ నాగిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ పిల్లలకు వచ్చే వ్యాధులలో పోలియో ఒకటని, పోలియో వస్తే పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గి, అవయవ వైకల్యం సంభవిస్తుందని, పోలియోని నివారించడానికి చుక్కల మందు అతి ముఖ్యమని అన్నారు. చుక్కల మందు నవ జాత శిశు వులతో పాటు ఐదు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలకు వేయవచ్చని తెలిపారు. కాబట్టి ఐదు సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని తల్లి తండ్రులకు సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ పోలియో మహమ్మారి నుండి పిల్లలను రక్షించడానికి ప్రభుత్వం ప్రతి ఏటా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, పూర్వం పోలియో మహమ్మారి వ్యాప్తి



అధికంగా ఉండేదని, పోలియో చుక్కల ద్వారానే పోలియో వ్యాప్తి అరికట్టబడిందని అన్నారు. పల్స్ పోలియో రెండు నిమిషాలలో వేస్తారని, కాబ్బటి పిల్లల బంగారు భవిష్యత్తుకు తల్లి తండ్రులు రెండు నిమిషాలు కేటాయించి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ వెంకట లక్ష్మి, మునిసిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో డ్రాప్స్ వేసిన ఎమ్మెల్యే యశస్విని

**పాలకుర్తి, మార్చి 3 (నిఘా న్యూస్):** రెండు చుక్కలు నిండు జీవితం అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్ల లోపు చిన్నారులు అందరికీ తెలంగాణ రాష్ట్ర వైద్యశాఖ ఆధ్వర్యంలో పోలియో దినోత్సవం నిర్వహించి పోలియో చుక్కలు. వేశారు, పాలకుర్తి మండలంలోని 36 గ్రామపంచాయతీలలో 11 సెంటర్లలో పోలియో చుక్కల కార్యక్రమం కొనసాగింది. ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కేంద్రాలలో పోలియో చుక్కలు వేశారు, మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో రహిత దేశంగా భారతదేశ ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. పోలియో చుక్కలు వేయించు కోవడానికి అందుబాటులో లేనివారికి నాలుగో, ఐదు తేదీలలో గ్రామీన ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి వేయడం జరుగుతుందని పోలియో చుక్కల కార్యక్రమం 100 శాతం నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ స్వామి గౌడ్, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల నాగన్న, పిసిసి మాజీ సభ్యులు గంగు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి




### పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి గోకినపల్లి మస్తాన్

**పాలేరు, మార్చి 3 (నిఘా న్యూస్):** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ మెనూ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గోకి నపల్లి మస్తాన్ డిమాండ్ చేశారు. ఆదివారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిప్పారెడ్డిగూడెంలో పిడిఎస్ యు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను విడుదల చేయాలని అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్ గురుకులాలు సొంతభవనాలను. ఈ సందర్భంగా పి డి ఎస్‌యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు చేస్తున్నాము విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులను విడుదల చేయాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలి విద్యార్థుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలి ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలి ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఎస్ ఆర్ బి జి ఎన్ ఆర్ పి జి విద్యార్థులకు ప్రత్యేక బిల్డింగును ఏర్పాటు చేయాలి స్కూల్ లలో మధ్యాహ్నం భోజనం వండే కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు తిప్పారెడ్డిగూడెం గ్రామ నాయకులు మల్లేష్ పవన్ కిట్టు సర్వేందర్ మహేష్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




మేడ్చల్ పట్టణంలోని ఎస్.ఎస్.జి పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ఈ మధ్య కాలంలో జరుగుతున్న చిన్న పిల్లల కిడ్నాప్ ల విషయంలో చిన్న పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఒకటవ తరగతి చదువుతున్న జి.వర్ధన్ చేసిన ప్రాజెక్ట్ ప్రతి చిన్న పిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ శ్రీలక్ష్మిలు, ఉపాధ్యాయులు సంతోషిలతో పాటు పలువురు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

*-మేడ్చల్, మార్చి 3 (నిఘా న్యూస్):*

## కేజీ టు పీజీ క్యాంపస్ లో...

### బీసీ హాస్టల్ ను పునః ప్రారంభించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం



**గంభీరావుపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించిన కేజీ టు పీజీ క్యాంపస్ బీసీ హాస్టల్ ను పున ప్రారంభించాలని బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హామీద్ వినతి పత్రం అందజేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఆధునిక హంగులతో నిర్మించిన కేజీ టు పీజీ క్యాంపస్ లో బీసీ హాస్టల్ లేక విద్యార్థులు సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో గతంలో బీసీ హాస్టల్ ను విద్యార్థులు లేక మూసి వేయడం జరిగింది. గత ప్రభుత్వం బీసీ హాస్టల్ ను ప్రారంభించలేదు. కేజీ టు పీజీ క్యాంపస్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని, బీసీ హాస్టల్ ను పున ప్రారంభించాలని హామీద్ కోరడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించాడని అయన తెలిపారు.


## నల్ల పోచమ్మకు ఘనంగా బోనాలు



**గంభీరావుపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఎస్సీ కుల సంఘాల ఆధ్వర్యంలో మహిళలు నల్ల పోచమ్మకు చలి బోనాలు తీయడ జరిగింది. గ్రామస్తులంతా చల్లగా ఉండాలని గ్రామాన్ని క్షేమంగా ఉంచుకోవాలని నల్ల పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కుల సంఘ వైస్ ప్రెసిడెంట్ బండ రమేష్ శరిపల్లి సతీష్ బండ విష్ణు కుమార్ అనంత నరసింహులు కూడెల్లి ప్రవీణ్ కుమార్ కూడెల్లి ఎల్లయ్య బండ నరసయ్య బండ విజయ్ కుమార్ అనంత సుధాకర్ భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన కార్యవర్గం

### అధ్యక్షులుగా మాడుగుల రాజయ్య



**గంభీరావుపేట, మార్చి 3 (నిఘా న్యూస్):** గంభీరావుపేట శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాడుగుల రాజయ్య, ఉపాధ్యక్షులుగా గుడికాడీ మహేష్, కోట పెద్ద బుమయ్య ప్రధాన కార్యదర్శిగా ఆసరి రవి, కోశాధికారి గుడికాడి రాములు సలహాదారులుగా కోట ఎల్లయ్య గుడికాడి బుచ్చయ్య యాడారపు రాజంలను సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ అందరి సహకారంతో సంఘ అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం




**వలిగొండ, మార్చి 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో డోర్ టూ డోర్ కరపత్రాలు అవిస్కరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్. పార్లమెంట్ ఇంఛార్జి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్. నియోజకవర్గ అధ్యక్షుడు అవేజ్ చిస్తి. జిల్లా ప్రధాన కార్యదర్శి చేగురి బాలు సోషల్ మీడియా కార్యదర్శి నితిన్ కుమార్ సూపర్ శ్రీ కోఆర్డినేటర్ శ్రీలత, సాయి తదితరులు ఉన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ వార్డు అంగన్వాడీ కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ బచ్చ రాజు నాయకులు కలిసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ప్రతి ఒక్కరు భాధ్యతతో తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు.

*-పీర్జాదిగూడ, మార్చ్ 3 (నిఘా న్యూస్):*

## ఘట్ కేసర్ లో పోలియో చుక్కలు

### మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి



**ఘట్ కేసర్, మార్చి 3 (నిఘా న్యూస్):** పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రజలు తమ పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి గౌడ్ తెలిపారు. మున్సిపల్ పరిధి ఎన్ ఎఫ్ సీ నగర్ లోని బస్తీ దవాఖానలో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పలువురు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. పిల్లలు పోలియో మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చంద్రగిరిని ఐటీ హబ్ గా మారుస్తాను

### తెలుగుదేశం నేత పులివర్తి నాని



**చంద్రగిరి, మార్చి 3 (నిఘా న్యూస్):** చంద్రగిరి తెలుగుదేశం పార్టీ యువత ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివర్తి నాని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టిందని అన్నారు. నాయకులు వాడుతున్న భాష కూడా అభ్యంతరకరమైనదన్నారు. యువత తల్లితండ్రులు అధైర్యపడవద్దని, సాఫ్ట్వేర్ కంపెనీలు తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటానని పులివర్తి నాని హామీ ఇచ్చారు.చంద్రగిరిని గంజాయికి గంజాయికి హబ్ గా మార్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రహిత నియోజకవర్గం నా బాధ్యత అని పులివర్తి నాని అన్నారు. ఉన్నత చదువులు చదివిన యువత ఉద్యోగాలు లేక పొట్టకూటి కోసం వలస బాట పడుతున్నారని అన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

## గోపూజ చేసిన జడ్పిటిసి పద్మజ



**ధర్మపురి, మార్చి 3 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా గో సేవా విభాగం అధ్యక్షులు మంద మల్లేశం,భజన బృంద సభ్యుడు నోముల గోపాల్ రెడ్డి మరియు ధర్మారం మండలం జెడ్పిటిసి సభ్యురాలు ఆలయ వ్యవస్థాపకులు పుస్కురి పద్మజ, గ్రామ పెద్దలు సీతారామచంద్ర స్వామి భక్తులు గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.మంద మల్లేశం గో విశిష్టత గురించి గోస సంరక్షణ గురించి ఆరాధన గురించి వివరించారు.ప్రతి నెలలో వచ్చే రెండు అష్టమిళలు,గోపూజరామాలయంలోచేయాలనిభక్తులు నిర్ణయించుకు న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మేడమేని తిరుపతి,ఎన్ఆర్ఐ ద్యాగేటి ఉదయ్,కాంపెల్లి రాజేశం,ఓరెమ్ చిరంజీవి,పిట్టల స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం

### ఒక్కరోజులోనే టార్గెట్ రీచ్



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 3 (నిఘా న్యూస్):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో పోలియో వ్యాధి బారీన పడకుండా ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో తెలంగాణా వ్యాప్తంగా ప్రారంభించిన పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం మండలంలో విజయవంతం అయింది. మండల వ్యాప్తంగా 3147 మంది చిన్నారులను గుర్తించగా మొదటి రోజే 3091 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసి టార్గెట్ ను ఛేదించారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో మిగిలిన రెండు రోజులు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ అందని చిన్నారులను గుర్తించి వారికి కూడా పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని మండల వైద్యాధికారి ప్రియాంక తెలియజేశారు. మండల వ్యాప్తంగా 103 మంది సిబ్బంది పాల్గొని మారుమూల ప్రాంతాలకు సైతం వెళ్ళి ఈ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# రేపటి బిసి సభను జయప్రదం చేయండి



### టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్

**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** మంగళగిరిలో రేపు జరగబోవు జయహో బిసి బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన బీసీ కులాల సాధికారిక కన్వీనర్లు కుల సంఘాల నాయకులతో కలిసి చర్చించడానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున సుమారు పది లక్షల మందితో జర గబోవు బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుండి తిరుపతి పార్లమెంటు పరిధిలో 500మంది లెక్కన పాల్గొనాలని అదే విధంగా ప్రయాణానికి తగిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని పిలుపు నిచ్చారు. బీసీ కులాలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని జరగబోవు బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ఉంటుంది. కాబట్టి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గం లోని బీసీ కుల నాయకులు కన్వీనర్లు తమ కులాలకు సంబంధించిన డిక్లరేషన్ ఫారాలను జిల్లా కార్యాలయానికి అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తమ పరిధిలో తప్పనిసరిగా బయలుదేరి బహిరంగ సభ హాజరవుతామని హామీ ఇచ్చారు ఈ సమావేశానికి బి సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వామి యాదవ్ బీసీ సెల్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివ బీసీ సెల్ జిల్లా కార్యదర్శులు ఆనంద యాదవ్ తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహనాచారి. గాండ్లసాధికారిక రాష్ట్ర సభ్యులు జగన్నాథం యాదవ సాధికారిక రాష్ట్ర సభ్యులు మధుసూదన్ యాదవ్ రజక సాధికారిక రాష్ట్ర సభ్యులు శంకరన్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితురాలికి సన్ రైజ్ సాయం




**ఘట్ కేసర్, మార్చి 3 (నిఘా న్యూస్):** ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవటమే లక్ష్యంగా సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు వై. సుందర్ రావు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్సీ నగర్లోని ట్రస్ట్ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా మక్త అనంతరం గ్రామానికి చెందిన టైలర్ దొంకెన రాజు గౌడ్ భార్య కవిత గత కొన్ని రోజులుగా గుండె జబ్బుతో పాటు కిడ్నీ, ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స తీసుకునేందుకు బాధపడుతున్నాడంతో ట్రస్ట్ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఆర్థికంగా పేదలై ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరిని ట్రస్ట్ ఆదుకుంటున్నట్లు తెలిపారు. ట్రస్ట్ అందించే ఆర్థిక సహాయాన్ని తమ వంతు సహాయంగా ట్రస్టు సభ్యులు ప్రతినెల అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎం.శ్రీకాంత్, సభ్యులుబి సోమయ్య, ఎం.దేవేందర్, డి.ఐలయ్య, జి.బంగారు బాబు, ఎం సాంబశివరావు, ఏం మల్లికార్జున రావు, టి కృష్ణ, బి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వేమన విజ్ఞాన కేంద్రంలో వైద్య శిబిరం



**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** తిరుపతి యశోద నగర్ లోని ఎంబి భవన్ లో వేమన విజ్ఞాన కేంద్రం మరియు ప్రజా ఆరోగ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య,మందుల పంపిణీ శిబిరం విజయవంతంగా నిర్వహించారు ఈ శిబిరానికి సంకల్ప, కృష్ణ తేజ డెంటల్ కాలేజ్ ఆసుపత్రి వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి ఎం నాగార్జున మాట్లాడుతూ పేద ప్రజలు వైద్యం కోసం వేలాది రూపాయలు ఖర్చు పెట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటి వారికి కోసం వేమన విజ్ఞాన కేంద్రం, ప్రజా ఆరోగ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రోగులకు బీపీ, షుగర్, చర్మవ్యాధులు, న్యూరాలజీ, దంతసంబంద, మహిళలకు సంబంధించిన వైద్య నిపుణులచే ఉచితంగా పరీక్షలు నిర్వహించి వైద్యం అందించడం జరిగిందన్నారు. వైద్యులు సూచించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల నిరుపేద ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రంసభ్యులు డా.జాలేశ్వర్ రావు, ఓ.వెంకటరమణ, ముని లక్ష్మీ, హేమలత, శ్రీనివాస్, చదలవాడ డెంటల్ కాలేజి వైద్యులు డా.శిరీష, డా. అక్షయ వారి వైద్యబృదం పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి



### ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి

**తిరుపతి, మార్చి 3 (నిఘా న్యూస్):** జీవకోన నందీశ్వర రెడ్డి యువజన సంఘం వారు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంకి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తు గత నాయకులు ఈ జీవకోనని ఎలా చిత్రీకరించారో మీకు తెలుసునని ఏవిధంగా అభివృద్ధి చేయకుండా ఏమి చేశారో మీరే చూశారు. ప్రస్తుతం నేను ఏమి చేశానో కూడ మీరే చూస్తున్నారు. జీవకోనలోని ప్రతి సంధుల్లో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించాం. దీంతో స్థానికుల ప్రజల జీవన ప్రమాణాలు ఎలా మెరుగుపడ్డయో అలోచనచేయాలి.జీవకోన జీవలింగేశ్వర స్వామి గుడి ఎదురుగా ఉన్న రోడ్డును ఎంతో సుందరంగా వెడల్పు చేశాము విద్యుత్ దీపాలతో అలంకరించాము అభివృద్ధికి నోచుకోని జీవకోనను ఎలా అభివృద్ధి చేసి చూపించామో మీరే ఒకసారి ఆలోచించాలన్నారు. దీని వల్ల లంచాలకు తావు లేకుండా గంటల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయింది. అంతేకాకుండా పేదరికం లేకుండా చేయడమే జగనన్న లక్ష్యం. ఇందుకోసమే పేద, మధ్య తరగతి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం చదువులు ప్రవేశపెట్టారు. భవిష్యత్తులో ఐ.బి సిలబస్ ప్రవేశ పెట్టి పాఠ్య ప్రణాళికలో మార్పులు చేశారు. ఇలాగే మరో 25 ఏళ్లు నాణ్యమైన విద్యను అందిస్తే పేదరికాన్ని నిర్మూలించవచ్చు. జగనన్న అనుక్షణం మహిళల అభ్యున్నతి, నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ఇటు అభివృద్ధి అటు సంక్షేమం కొనసాగాలన్నా రాబోయే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థిస్తునున్నారు.

## తల్లాడలో పల్స్ పోలియో విజయవంతం

### ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు




**తల్లాడ, మార్చి 3 (నిఘా న్యూస్):** సమాజంలో చిన్నారుల నిండు జీవితానికి రెండే చుక్కలని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం తల్లాడలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ పోలియో చుక్కలను వేయించుకోవాలని సూచించారు. తల్లాడ మండలంలోని ప్రతి గ్రామంతో పాటు ప్రధాన కూడళ్ళ వద్ద కేంద్రాలు ఏర్పాటు చేశారని, ఆయా సెంటర్లో చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని అన్నారు. పోలియో రహిత తెలంగాణగా ఉండాలంటే ప్రతి ఒక్కరు రెండు చుక్కలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్, ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి దామోదర్ ప్రసాద్, సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడించాలి



**ఖమ్మం, మార్చి 3 (నిఘా న్యూస్):** కొనిజర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు లేకున్నా రాష్ట్రాలు అభివృద్ధి చేసాం. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బిల్లులన్నింటికి కే.సి.ఆర్. వంత పాడాడు. కేంద్ర ప్రభుత్వం 3 నల్ల చట్టాలను ప్రవేశ పెట్టినప్పుడు బిఆర్ఎస్ పార్టీలు ఎందుకు నోరువిప్పలేదు. బయటికి మాత్రం ఆ నల్ల చట్టాలను విమర్శిస్తున్నట్టు దొంగనాటకాలు ఆడిన బీఆర్ఎస్ పార్టీ, బీజేపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీలు డిల్లీ కి దోస్తీ గల్లిలో లొల్లి అన్నట్టుగా నాటకాలు చేస్తున్నారు.

## విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడిగా యార్లగడ్డ



**విశాఖపట్నం, మార్చ్ 23 (నిఘా న్యూస్):** విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవటం జరిగిందని, యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆంధ్ర యూనివర్సిటీ హిందీ భవన్ లో జరిగిన మీడియా సమావేశం లోఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా హిందీ వినియోగం, ప్రచారంలో అగ్రభాగాన వున్న సంస్థ 'విశ్వ హిందీ పరిషత్'. ఈ సంస్థ ప్రపంచంలోని వివిధ దేశాలలో భారతీయ సంస్కృతిని హిందీ భాష ద్వారా వ్యాప్తి చేయడానికి కృషి చేస్తున్నది. భారతదేశంలో అన్ని ప్రాంతీయ భాషలతో సమన్వయం చేసి హిందీ శబ్దశక్తిని పెంచడం, తద్వారా భాషాపరంగా జాతీయ సమైక్యతను సాధించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలను నెరవేర్చడానికి సుదీర్ఘ కాలంగా హిందీయేతర ప్రాంతీయుడైనప్పటికీ తెలుగు, హిందీ భాషల వ్యాప్తికి విశేషమైన కృషిచేస్తున్న ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ను జాతీయ అధ్యక్షుడిగా తనను నియమించారని ఆయన అన్నరు. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాలు వుంటారని ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి వివిధ దేశాలలో ఈ సంస్థ లక్ష్యాలను విజయవంతంగా నిర్వహిస్తారన్న నమ్మకంతో తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించడానికి సంస్థ కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన తెలిపారు.

## నాలుగువ వార్డులో పోలియో కార్యక్రమం

**మేడ్చల్, మార్చి 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కిష్టాపూర్ అంగన్వాడి బస్తీ దవాఖానాలో చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పల్స్ పోలియో ఎంతో ఆవశ్యకమని ప్రతి ఒక్కరు తమ చిన్నారులకు పోలియో చుక్కలను వేయించాలని కోరారు. వార్డు లోని చిన్నారులకు ఉదయం నుండే పల్స్ పోలియో చుక్కలను బస్తీ దవాఖాన వైద్యులు, ఆశా వర్కర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కలను పంపిణీ చేశారు.



## విజయవంతంగా 5కే 10కే రన్



**మేడిపల్లి, మార్చి 3 (నిఘా న్యూస్):** ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో రాచకొండ రనర్స్ వారి ఆధ్వర్యంలో ఏవి కన్స్ట్రక్షన్ సౌజన్యంతో నందనవనం పార్క్ నందు నిర్వహించిన 5కే, 10కే, 21కే రన్ లో ముఖ్య అతిధిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పోలీస్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ 5, 10, 21కే రన్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ రన్ ద్వారా ఆరోగ్యంగా ఉండడం, ఫిట్ గా ఉండడం ఎంత అవసరమో తెలియజేస్తున్నారన్నారు. మానసికంగా శారీరకంగా ప్రజలు తమ ఆరోగ్యం మెరుగుపరుచుకునేందుకు వ్యాయామం, వాకింగ్, రన్నింగ్, యోగ మొదలైనవి క్రమం తప్పకుండా రోజు వారి దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు.

## నారీశక్తి వందన్ 3కే రన్

**బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి**




**శేరిలింగంపల్లి, మార్చి 3 (నిఘాన్యూస్):** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,వారికి ప్రాధాన్యతనిస్తూ, సమన్యాయం కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రవికుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించిన నారిశక్తీ వందన్ 3కే రన్ లో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చ రాష్ట్ర కార్యదర్శి గీత ,మహిళా మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పందనతో కలిసి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడి రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకలు వరలక్ష్మి, విద్యా పాండే మాధవీలత, శివా సింగ్ గోపాల్,రన్ కి విచ్చేసిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 40వేల మందిరాల... పునర్నిర్మాణమే లక్ష్యం

**గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్**



**తాండూరు, మార్చి 3 (నిఘా న్యూస్):** ప్రతి ఒక్కరు హిందూ ధర్మం కోసం పోరాడాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పిలుపు నిచ్చారు. తాండూరు నియోజకవర్గంలోని యాలాల మండల పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని పాటించాలని హిందూ ధర్మం కోసంపోరాడాలని అన్నారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం తరహాలోనే త్వరలో కోర్టు ఆదేశాలతో మధుర, కాశీలో సైతం దేవాలయాల పునర్నిర్మాణం పూర్తి చేసి తీరుతామని వెల్లడించారు. అదేవిధంగా దేశంలో 40వేల ఆలయాలను పునర్నిర్మాణం చేస్తామని అదే బిజెపి పార్టీ లక్ష్యం అని వెల్లడించారు. ఈ లక్ష్యం నెరవేరితే మా బామ్మర్ది అసదుద్దీన్ ఓవైసీ తట్టుకోలేడని ఆయనపై తీవ్ర విమర్శలు చేశారు. అంతకుముందు సభ వేదిక పై శివాజీ చత్రపతి మహారాజ్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు.

## చిన్నారెడ్డివి... ఒంటెద్దు పోకడ

# కక్ష రాజకీయాలు




- ఎండనక వాననక పార్టీ కోసం కష్టపడ్డాం
- ఉమ్మడి పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, మార్చి3 (నిఘా న్యూస్):** ప్రభుత్వం లేనప్పుడు ఎండనక వాననక ఒకరికి ఒకరు తోడై కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలను సీనియర్ నాయకులను, అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కష్ట పడ్డామని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్లు చాలామంది ఉన్నామని, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఒంటెద్దు పోకడలు, కక్షపూరిత రాజకీయాలు చేయడం సరికాదని ఉమ్మడి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఉమ్మడి పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అంతకుముందు మాజీ మంత్రి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి క్యాబినెట్ పదవి ఇచ్చిన తర్వాత వనపర్తి నియోజకవర్గంలో చిన్నారెడ్డి ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన మేఘారెడ్డిని పార్టీ కార్యకర్తలను మర్చిపోతున్నారని వారు వాపోయారు.రాజకీయ కక్ష పూరితంగా ముందుకు పోతున్నాడని. ఇది సరైన పద్ధతి కాదని వారన్నారు. ప్రభుత్వం లేనప్పుడు ఎండనక వాననక ఒకరికి ఒకరు తోడై కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన పార్టీ కార్యకర్తలను సీనియర్ నాయకులను, అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కష్టపడ్డామని కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్నోళ్లు చాలామంది ఉన్నామన్నారు. అందర్నీ సమన్వయంతో చిన్నారెడ్డి వ్యవహరించాలని వారు అన్నారు. గత 35సంవత్సరాలు రాజకీయ సేవలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులు కావడానికి మాలాంటి కార్యకర్తలే అని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు రెండు పర్యాయాలుగా నిన్ను తిడుతూనే ఉన్నారు.నిన్ను తిట్టిన వాళ్లనే కాంగ్రెస్ పార్టీలో చేర్చడం దేనికి సంకేతం అని అడిగారు.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టి చూసుకుంటా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటలు మీకు గుర్తుకు రావట్లేదా అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, శ్రీ రంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, బీరం రాజశేఖర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్,జిల్లా ఎస్సీ సెల్ మాజీ కోశాధికారి దూపం సర్వేష్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మండల నాయకులు దయాకర్ రెడ్డి,జిల్లా బిసి సెల్ నాయకులు రాములు యాదవ్, వెంకట రమణ, సీనియర్ మండల నాయుకులు యుగేందర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు సునీల్ కుమార్, రజక నరసింహ, భాను ప్రకాష్ రెడ్డి, వినయ్, జి.ఎన్ గౌడ్,కంచిరావు పల్లి గ్రామ అధ్యక్షుడు రాముడు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్,శివ సాయి, రాజగౌడ్,యువనాయకులు గంధం అంజి, పెద్దింటి చంద్రయ్య,శ్రీను పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పాలనలో...

# యువతకు ఉరి తాళ్లే దిక్కు

**తెలుగు యువత నాయకుడు రవి నాయుడు**




**తిరుపతి, మార్చి 3(నిఘా న్యూస్):** రాష్ట్రంలో యువత భవిత దయనీయంగా ఉందని ఉపాధి, ఉద్యోగ, పెట్టుబడులు లేక అభివృద్ధి లేక సర్వ నాశనం అయిపోయిందని అందుకే జగన్మోహన్ రెడ్డిని గద్దె దింపాలని తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకుడు రవి నాయుడు పిలుపు నిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో అనేక ధర్నాలు పోరాటాలు చేశామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. యువత నిరాశతో కొట్టు మిట్టాడుతుందన్నారు. ఇతర రాష్ట్రానికి వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. జగన్మోహన్ రెడ్డి తెలివితో ఏపీ సచివాలయం కూడా 370 కోట్లకు తాకట్టు పెట్టడం చూస్తే, ఈ రాష్ట్రంలోని దేవాలయాల ఆస్తులు కూడా తాకట్టు పెట్టాడేమో అని ఒకసారి ఆలోచించాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ, యువకులు ఆలోచించి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించే తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## వాలీబాల్ లీగ్‌లో కాలికట్ హీరోస్ ముందంజ



**హైదరాబాద్, మార్చి 3 (నిఘా న్యూస్):** చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన రూపే ప్రైమ్ వాలీబాల్ లీగ్ మూడో సీజన్‌లో మ్యాచ్‌లో కాలికట్ హీరోస్ జట్టు 15-13, 18-16, 16-14తో వరుస సెట్లలో హైదరాబాద్ బ్లాక్ హాక్స్‌ను ఓడించిందని నిర్వాహకులు ఆదివారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గత మ్యాచ్‌లో ముంబై చేతిలో పరాజయం నుంచి బయటపడిన కాలికట్ 8 పాయింట్లతో టాప్ ప్లేస్‌కు దూసుకొచ్చిందన్నారు. ఆ జట్టు ఆటగాడు చిరాగ్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడని తెలిపారు.





మేడిపల్లి రెండవ డివిజన్ లో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్లో హైవేకు అతి దగ్గరలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ తొ మరో అక్రమ నిర్మాణం వెలుస్తుంది. మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నారని, కమిషన్లకు కక్కుర్తి పడి మున్సిపాలిటీని నాశనం చేస్తున్నారని స్థానికులు ఆరోపించారు.

– మేడిపల్లి మార్చ్ 3 (నిఘా న్యూస్):

## రాష్ట్రస్థాయి కరాటేలో అల్ఫోర్స్ విద్యార్థులు



**రామడుగు, మార్చి3 (నిఘా న్యూస్):** వేములవాడ పట్టణంలోని శ్రీ నందీశ్వర ఫంక్షన్ హాల్ లో తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు వెండి పతకాలు సాధించించి అబ్బుర పరిచారు. పథకాలు సాధించిన వారిలో ఆరవ తరగతి చదువుతున్న రాగం సంక్షిత, కొత్తూరు అక్షర, జిట్టవేని రేవంత్ లు ఉన్నారు. కరాటే కటాస్ లో ఈ పథకాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## విలేకరి ముసుగులో... ఫారెస్ట్ గుట్ట ఆక్రమణ

- గుట్టపై శిలువ నిర్మాణాలకు ఎమ్మెల్యే అండ..?
- శిల్పాలను తొలగిస్తే అంతు చూస్తానని బెదిరింపులు





**పినపాక, మార్చి 3 (నిఘా న్యూస్):** మణుగూరు మండలం కూనవరం పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ నగర్ రిజర్వ్ ఫారెస్ట్ గుట్టపై నిర్మాణాలు జరుగుతున్నాయి అనే సమాచారం మేరకు ఓ రిపోర్టర్ అక్కడకు వెళ్లి న్యూస్ కవరేజ్ చేస్తుండగా అక్కడికి వచ్చిన ఒక పేపర్ విలేకరి పిలిచిన వారికి సిగ్గువుండాలి, లేదా వచ్చిన వారి కన్నా వుండాలని అవేశంతో వుగిపోతు సాటి విలేఖరి అని చూడకుండా అసభ్య పదజాలం వాడారు. స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలు మాకు వున్నాయి. మమ్మల్ని ఎవరు ఎం చేయలేరనే విధంగా ప్రవర్తించిన తీరు విస్మయానికి గురి చేస్తుంది. నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను వెలికితీసి అధికారులకు చేరవేస్తూ ప్రజల మన్నలను పొందుతున్న విలేకరి పై ఈ విధంగా మాట్లాడటం పద్ధతి కాదని సాటి విలేకరులు అన్నారు. అధికారులు గుట్టను ఆక్రమించుకొని నిర్మాణాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, వన్యప్రాణి ప్రేమికులు డిమాండ్ చేశారు.

# డిసిపి కార్యాలయంలో అగ్ని ప్రమాదం






**అంబర్ పేట, మార్చి 3(నిఘా న్యూస్):** అంబర్ పేట సిపిఎల్ రోడ్ లోని ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో డిసిపి కార్యాలయంలోని ఇన్వెటర్ బ్యాటరీలలో ఒకసారిగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో రెండు బ్యాటరీలు, ఒక కరెంటు మీటర్ పూర్తిగా కాలిపోయాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్ సిబ్బందితో కలిసి వెంటనే అక్కడికి చేరుకున్నారు. అనంతరం నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఫైళ్లు దగ్ధం కాలేదని,20 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. అయితే ఆదివారం కావడంతో కార్యాలయంలో ఉద్యోగులు ఎవరూ లేరు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com